పండ్ల తోటలకు ప్రత్యేక సబ్సిడీ

మారుతున్న కాలానికి అనుగుణంగా పంటలు సాగు చేయండి

రాష్ట్ర రైతు కమిషన్ చైర్మన్ ముదిరెడ్డి కోదండ రెడ్డి



యాచారంలో రైతు వారోత్సవాలకు హాజరైన కోదండరెడ్డి

యాచారం, మే 5, ప్రభాతవార్త: యాచారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ఉద్యాన శాఖ ద్వారా రైతు వారోత్సవ కార్యక్రమాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ చైర్మన్ ముదిరెడ్డి కోదండ రెడ్డి, ఏ డబ్ల్యు సి డైరెక్టర్ బి గోపాల్, అదనపు డైరెక్టర్ హార్టికల్చర్ సరోజినీ దేవి క్లస్టర్ అధికారులు ఇబ్రహీంపట్నం ఆర్డిఓ అనంతరెడ్డిలత పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి మాట్లాడుతూ.. మారుతున్న కాలానికి అనుగుణంగా రైతులు పంటలను మార్పిడి చేసి వాణిజ్య పంటలను పండించాలని సూచించారు. అందులో ముఖ్యంగా హార్టికల్చర్ పై దృష్టి సారించాలని కోరారు.

సమశీతోష్ణ మండలం అయిన తెలంగాణ రాష్ట్రంలో ఆయిల్ ఫామింగ్ చాలా అద్భుతంగా పండుతుందని దానిపై రైతులు అవగాహన పొంది సాగు చేయాలని సూచన చేశారు. ప్రభుత్వం కూరగాయలు పండ్లతోటలు వంటి వాణిజ్య పంటలపై ప్రత్యేక సబ్సిడీలు అందజేస్తోందని గుర్తు చేశారు. కార్యక్రమంలో హార్టికల్చర్ ద్వారా సాగు చేస్తున్న పంటలను, దానికి కావలసిన పరికరాలను వివిధ స్టాళ్లలో ప్రదర్శించారు. ప్రభుత్వం తక్కువ ధరకు సబ్సిడీతో అందజేస్తున్న పరికరాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్లాంట్ బ్రీడింగ్ సైంటిస్ట్ కృష్ణా నిఖిల్, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆర్టికల్చర్ నాగరాజు, క్రీడా కెవికె సైంటిస్ట్ శ్రీకృష్ణ, డీఈవో డి ఉషారాణి, డి హెచ్ ఎస్ ఓ ఆర్ ఆర్ కే సురేష్, ఆర్డిఓ అనంతరెడ్డి, యాచారం తాసిల్దార్ అయ్యప్ప, ఎంపీడీవో రాధా రాణి, మాడుగుల ఎంపీడీవో విజయలక్ష్మి 2, ఇబ్రహీంపట్నం ఆర్టికల్చర్ ఆఫీసర్ నవీన, ఏఎంసీ డైరెక్టర్లు నరసింహ, గులాం అక్బర్, వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

భారీ షెడ్లను నేలమట్టం చేసిన దృశ్యం

హైడ్రా కన్నెర

అక్రమ మైనింగ్‌పై ఆకస్మిక దాడులు

ఆరు చోట్ల భారీ ఆపరేషన్

6క్రషింగ్ యూనిట్లు, 12 ఆర్ఎంసి ప్లాంట్లు ధ్వంసం

కొత్వాల్‌గూడ, వట్టినాగులపల్లి, గండిపేట్‌లలో కలకలం

బయటపడిన బడా సంస్థల అక్రమాలు

అక్రమ క్రషింగ్ యూనిట్లను యంత్రాలతో కూల్చివేస్తున్న సిబ్బంది

రంగారెడ్డి అర్బన్, (శంషాబాద్), మే5, ప్రభాతవార్త: ప్రభుత్వ ఆదాయానికి కోట్ల రూపాయల గండి కొడుతూ అక్రమంగా కొనసాగుతున్న మైనింగ్, స్టోన్ క్రషింగ్, రెడీ మిక్స్ ప్లాంట్ల (ఆర్ఎంసీ)పై హైడ్రా మంగళవారం భారీ ఎత్తున ఉక్కుపాదం మోపింది. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు హైడ్రా, రెవెన్యూ, కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ), పోలీసు శాఖల సమన్వయంతో రంగారెడ్డి జిల్లా శంషాబాద్ పరిధిలో ఏకకాలంలో ఆరు చోట్ల ఆకస్మిక తనిఖీలు నిర్వహించి అక్రమ యూనిట్లను యంత్రాలతో కూల్చివేశారు. శంషాబాద్ పరిధిలోని కొత్వాల్‌గూడ, వట్టినాగులపల్లి, గండిపేట్ తదితర ప్రాంతాల్లో కొనసాగుతున్న అక్రమ మైనింగ్ కార్యకలాపాలపై అధికారులు దృష్టి సారించారు. ప్రత్యేక ఆపరేషన్‌లో భాగంగా ఆరు స్టోన్ క్రషింగ్ యూనిట్లు,12 రెడీమిక్స్ ప్లాంట్లను ధ్వంసం చేసి సీజ్ చేశారు. కోర్ అర్బన్ రీజినల్ ఎకానమీ పరిధిలో అనుమతులు లేకుండా కొనసాగుతున్న ఈ యూనిట్లు ప్రభుత్వ ఆదాయానికి భారీ నష్టం కలిగిస్తున్నట్లు అధికారులు గుర్తించారు.

కోట్ల రూపాయల విద్యుత్ బకాయిలు

కొత్వాల్‌గూడ శివారులో రాఘవా స్టోన్ క్రషర్స్, వట్టినాగులపల్లిలో పరమేశ్వరం స్టోన్ క్రషర్స్, శ్రీలక్ష్మి కన్స్ట్రక్షన్స్, పృథ్వి స్టోన్ క్రషర్స్, గౌలిగడ్డిలో గ్రేట్ ఇండియా మైనింగ్ సంస్థ, మత్త భగత్‌సింగ్ మైనింగ్ సంస్థలు అనుమతులు లేకుండా కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు అధికారులు నిర్ధారించారు. మైనింగ్, పీసీబీ అనుమతులు లేకపోవడం, కోట్ల రూపాయల విద్యుత్ బకాయిలు చెల్లించకపోవడం వంటి ఉల్లంఘనలు వెలుగులోకి రావడంతో కఠిన చర్యలు చేపట్టారు.

రాళ్ల పేలుళ్లకు భూప్రకంపనం!

అక్రమ తవ్వకాల వల్ల కాలుష్యం, రాళ్ల పేలుళ్లు, భూకంపనలతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పలుమార్లు అధికారులకు ఫిర్యాదులు చేశారు. కాలుష్య నియంత్రణ మండలి, మైనింగ్ శాఖలు హెచ్చరికలు జారీ చేసినా నిర్వాహకులు పట్టించుకోకపోవడంతో చివరకు జిల్లా యంత్రాంగం రంగంలోకి దిగి హైడ్రా ద్వారా ఉక్కుపాదం మోపించింది. ఈ చర్యపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నందిగామ మండలం అప్పారెడ్డిగూడలో బ్లాక్ తార్ రోడ్డు యంత్రాన్ని నడుపుతున్న ఎమ్మెల్యే

సేవ చేసే అదృష్టం అందరికీ రాదు

- మాది ప్రజలు మెచ్చే పాలన
- బిఆర్ఎస్ దోచుకోవడంతోనే కాలం వెళ్లదీసింది
- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

ఎసిబికి చిక్కిన వెల్జాల గ్రామ కార్యదర్శి శరత్

30 వేలు ఇస్తేనే అనుమతులు!

వేధిస్తున్న కార్యదర్శికి బాధితుడు షాక్

వలపన్ని అదుపులోకి తీసుకున్న ఎసిబి టీం

8న చౌదరిగూడెంలో కవిత బహిరంగ సభ

కృష్ణా జలాల్లో అన్యాయంపై గళమెత్తనున్న టిఆర్ఎస్ అధినేత్రి

నాణ్యత మేరకే ధాన్యం కొనుగోళ్లు

తూకం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, గోనె సంచులు అందుబాటులో ఉంచాలి

రైతుల సమయాన్ని వృథా చేయొద్దు

సమీక్షా సమావేశంలో కలెక్టర్ దీపక్ తివారీ అదేశం

10న ప్రధాని టూర్

మాట్లాడుతున్న ఇంచార్జి కలెక్టర్ మను చౌదరి

రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల్లో పర్యటన

ప్రతి శాఖ అప్రమత్తంగా ఉండాలి

భద్రత, ట్రాఫిక్ నియంత్రణ తదితర ఏర్పాట్లపై ముందస్తు ప్రణాళిక

చిన్నపాటి పొరపాటుకు కూడా అవకాశం వద్దు

అధికారులకు ఇంచార్జి కలెక్టర్ మను చౌదరి దిశానిర్దేశం

రంగారెడ్డి అర్బన్, మే5, ప్రభాతవార్త: ఈ నెల 10వ తేదీన భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ హైదరాబాద్‌తో పాటు రంగారెడ్డి జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు లేకుండా ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ మను చౌదరి సంబంధిత అధికారులను ఆదేశించారు. వివిధ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టటానికి వస్తున్న నేపథ్యంలో మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు చంద్రరెడ్డి, కిరణ్మయిలతో కలిసి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రధాని పర్యటన సందర్భంగా జిల్లా యంత్రాంగం చేపట్టాల్సిన ఏర్పాట్లపై పలు సూచనలు చేస్తూ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రధాని పర్యటన దేశ ప్రతిష్ఠకు సంబంధించిన కార్యక్రమమని, అందువల్ల ప్రతి శాఖ అప్రమత్తంగా ఉండి తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని సూచించారు. భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, విద్యుత్ సరఫరా, రవాణా, ఆహార భద్రత తదితర అంశాల్లో ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎక్కడా చిన్నపాటి పొరపాటుకు కూడా అవకాశం లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీతతో పాటు పోలీస్‌శాఖ, విద్యుత్ శాఖ, రవాణా శాఖ, ఫుడ్ సేఫ్టీ విభాగాల అధికారులు, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

సంప్రదాయ దుస్తుల్లోనే రండి

8న కొండగల్‌లో సిఎం చేతుల మీదుగా శ్రీవారి ఆలయ పునర్నిర్మాణానికి భూమి పూజ

ఏర్పాట్లను పరిశీలించిన సిఎంఓ ప్రధాన కార్యదర్శి

వైదిక ధర్మాన్ని గౌరవించే విధంగా డ్రస్ కోడ్ ఉండాలని సూచన

సిఎం వర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న సిఎంఒ ప్రధాన కార్యదర్శి, కలెక్టర్, ఎస్పీ

కొడంగల్, మే 5, ప్రభాతవార్త: కొడంగల్ ఈనెల 8న ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి పర్యటన ఖరారు కావడంతో మంగళవారం ఉన్నతాధికారులు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సిఎంఒ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరాజు, జిల్లా కలెక్టర్ దీపక్ తివారి, ప్రియాంక, జిల్లా ఎస్పీ స్నేహమోహ్రా, కడా ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు. తెలంగాణా తిరుపతిగా వెలుగొందుతున్న కొడంగల్ శ్రీమహాలక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణ పనులకు సిఎం రేవంత్‌రెడ్డి భూమి పూజ చేయనున్నారు. రూ.110 కోట్లతో వైఖానస ఆగమ శాస్త్ర ప్రకారం ఆలయాన్ని పునర్నిర్మాణానికి అన్ని ఏర్పాట్లూ పూర్తయ్యాయి. అక్కడే బహిరంగ సభలో సీఎం ప్రసంగించనున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నందారం ప్రశాంత్, ఎండోమెంట్, ఆర్‌అండ్‌బి, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొడంగల్ పట్టణంలోని కడా అభివృద్ధి కార్యాలయంలో జిల్లా అధికారులతో సీఎంఒ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు సమావేశం నిర్వహించారు. ఆలయ పునర్నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమం శాస్త్రోక్తంగా జరుగుతుందని, సంప్రదాయ దుస్తులతో రావాలని, వైదిక ధర్మాన్ని గౌరవించే విధంగా ఉండాలన్నారు. బస్సుల పార్కింగ్, భోజనాలు, ఎల్ఇడీ స్క్రీన్‌లు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించారు. కలెక్టర్ దీపక్ తివారి మాట్లాడుతూ శాఖల వారిగా ప్రొసీడింగ్స్ ఇచ్చామని, మొబైల్ టాయిలెట్స్, త్రాగునీరు, స్టేజీ ఏర్పాట్లు, వచ్చిన వారికి భోజన ఏర్పాట్లు, ఆయా శాఖల అధికారులు ఏర్పాట్లు చేస్తారన్నారు. మెడికల్, అంబులెన్స్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఫైర్, శానిటేషన్ ఏర్పాట్లు చేస్తామన్నారు. సమావేశంలో నారాయణపేట్ జిల్లా కలెక్టర్ సి.ప్రియాంక, అదనపు కలెక్టర్‌లు ఉమాశంకర్ ప్రసాద్,వెంకటాచారి, ఆర్‌డీఓలు అనిత,వాసుచంద్ర,సుధీర్‌లతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఏడాదిలో అందుబాటులోకి ఐటిపి ఏరో ఇండియా

600 మంది యువతకు ఉపాధి

పారిశ్రామికాభివృద్ధి కొత్త శిఖరాలను తాకుతోంది

ప్లాంట్ భూమి పూజ కార్యక్రమంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, సంస్థ ప్రతినిధులు

రంగారెడ్డి అర్బన్, మే 5 ప్రభాతవార్త : రాష్ట్ర గగనతలంలో పారిశ్రామికాభివృద్ధి సరికొత్త శిఖరాలను తాకుతోంది. శంషాబాద్ కేంద్రంగా ఏరోస్పేస్ రంగాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేలా రూ.453 కోట్ల భారీ పెట్టుబడితో ఏర్పాటవుతున్న ఐటీపీ ఏరో ఇండియా ప్లాంట్‌కు మంగళవారం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ...వది ఎకరాల విస్తీర్ణంలో రూపుదిద్దుకోనున్న ఈ ప్లాంట్ ద్వారా విమాన ఇంజన్లకు అవసరమైన అత్యంత కీలకమైన భాగాలను స్థానికంగానే తయారు చేయనున్నారని 2027 నాటికి పూర్తి స్థాయిలో అందుబాటులోకి రానున్న ఈ యూనిట్, సుమారు 600 మంది నైపుణ్యం కలిగిన యువతకు ఉపాధి కల్పించడమే కాకుండా ప్రపంచ ఏరోస్పేస్ సరఫరా వ్యవస్థలో తెలంగాణను ఒక అగ్రగామి శక్తిగా నిలబెట్టనుందన్నారు. పారిశ్రామిక ప్రగతికి, అత్యాధునిక తయారీ రంగానికి చిరునామాగా మారిన శంషాబాద్ ప్రాంతం ఈ ప్రాజెక్టుతో మరో కీలక మైలురా యిని అధిగమించనుందని తెలిపారు.

మాట్లాడుతున్న కలెక్టర్ దీపక్ తివారి

అశ్వారావుపేట్‌కు వికారాబాద్ రైతులు

ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన

కలెక్టర్ దీపక్ తివారి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త : ఉద్యానవన పంటల సాగుతో అధిక లాభాలు సాధించే దిశగా రైతులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో 99 రోజుల పాటు నిర్వహించే ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల్లో భాగంగా నిర్వహిస్తున్న రైతు వారోత్సవాలను పురస్కరించుకొని ఆయిల్ ఫామ్ విస్తీర్ణం, పథకాలపై ఉద్యాన, పట్టు పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ మాట్లాడుతూ, రైతులు ఆర్థికంగా బలపడే విధంగా ఉద్యాన పంటలు సాగు చేసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో లక్ష్యాలకు అనుగుణంగా ఆయిల్ ఫామ్ సాగుకు అధికారులు కృషి చేస్తున్నారని, రైతులు కూడా ఆయిల్ ఫామ్ సాగుకు ముందుకు రావాలని కలెక్టర్ తెలిపారు. ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన కల్పించేందుకు వీలుగా అశ్వారావుపేట్ ప్రాంత పర్యటనకు రైతులను తీసుకెళ్ళేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఆయిల్ ఫామ్ సాగుతో పాటు పండ్లు, పూలు, కూరగాయల పంటల సాగుకు రైతులను సన్నద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు. రైతులు అధికారుల సహకారం తీసుకొని అధిక ఆదాయాన్ని ఆర్జించే విధంగా పంటల సాగు చేయాలని కలెక్టర్ తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వారం రోజుల్లో పూర్తిస్థాయిలో ప్రారంభిస్తామని, జూన్ నెలలో జొన్నల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. రైతులు భూసార పరీక్షలు చేయించుకుని దానికి అనుగుణంగా పంటల సాగు చేయాలని కలెక్టర్ తెలిపారు. రైతులకు నానో యూరియా, డీఏపీ వాడకంపై అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. అవగాహన సదస్సులో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వెంకటాచారి, జిల్లా వ్యవసాయ అధికారి రాజా రత్నం, ఉద్యానవన, పట్టు పరిశ్రమల జిల్లా అధికారి సత్తార్, మార్కెట్ కమిటీ చైర్మన్‌లు చాపల శ్రీనివాస్, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ స్టేషన్‌ల మ్యాపింగ్ కచ్చితత్వంతో ఉండాలి

-అడిషనల్ కమిషనర్



భూమి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే

మాది ప్రజలు మెచ్చే పాలన

★ దోచుకోవడం దాచుకోవడంతోనే బిఆర్ఎస్ కాలంవెళ్లదీసింది
★ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
★ నందిగామ- అప్పరెడ్డిగూడా మధ్య రూ.2.75 కోట్లతో హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి శ్రీకారం

నందిగామ, మే 5, ప్రభాతవార్త: ప్రజలు నమ్మకంతో ఓటు వేసి గెలిపించారని, ఆ విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా కాంగ్రెస్ సర్కార్ ప్రగతి వైపు దూసుకెళ్తుందని షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. మంగళవారం నందిగామ మండలం అప్ప రెడ్డి గూడా నందిగామ మధ్య శిధిలావస్థకు చేరుకున్న వంతెనను హై లెవెల్ బ్రిడ్జిగా నిర్మించడం కోసం రూ.2.75 కోట్ల నిధులతో నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే పదవి కేవలం హోదా కాదని, అది ఒక బాధ్యత కర్తవ్యం అని పేర్కొన్నారు. గత పదేళ్ల బిఆర్ ఎస్ అభివృద్ధి సంక్షేమం పేరిట అందినంత దోచుకోవడం దాచుకోవడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. పనుల్లో నాణ్యత పాటించాలని, స్థానిక నాయకులు చేదోడు వాదోడుగా ఉంటారని పనులలో నాణ్యత విస్మరిస్తే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ప్రగతి ప్రదాత ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చొరవతో దశాబ్దాల కల నెర వేర పోతున్నందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుతూ స్థానిక నాయకులు స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఏం శివ శంకర్ గౌడ్, అప్పారెడ్డి గూడ సర్పంచ్ మల్లేష్, నందిగామ సర్పంచ్ కొమ్ము కృష్ణ,సిడి తండా సర్పంచ్ ముడావత్ గబ్రుచౌహన్, ఉప సర్పంచ్ లు సి ప్రభు, ఎర్ర వెంకటేష్ గౌడ్, ముడావత్ రవీందర్ నాయక్, మాజీ ఎంపిటిసిలు చంద్రపాల్ రెడ్డి, కుమార్ గౌడ్, నాయకులు పసుల బుచ్చయ్య, కావలి కృష్ణ, సీతారాం, పిట్టల రాములు, జ్ఞానేశ్వర్, పాతులావత్ శ్రీనునాయక్ ఎస్ వెంకట్ రెడ్డి, చంద్రశేఖర్ గౌడ్, బి జంగయ్య గౌడ్, వార్డు సభ్యులు బొమ్మగల నర్సింహులు అగ్గిప్రసాద్, గంగిశెట్టి శ్రీశైలం, శివగళ్ళ సుమన్, ఎం ప్రభాకర్, తేజ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అకాడమీ కరపత్రాలను పరిశీలిస్తున్న మంత్రులు పొంగులేటి, శ్రీధర్ బాబు

ఉన్నత స్థాయి శిక్షణను

సద్వినియోగం చేసుకోవాలి

షాద్‌నగర్, మే 5, ప్రభాతవార్త : షాద్ నగర్ పట్టణంలో యువ విద్యావేత్తలు ప్రారంభించిన విట్జీ ఐఐటీ, నీట్, సిఏ అకాడమీ విజయవంతం అవుతుందని రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి ఆశాభావం వ్యక్తం చేశారు. మంత్రులను అకాడమీ ప్రతినిధులు ప్రభాకర్ రెడ్డి,ప్రవీణ్ కుమార్, యోగేందర్, దేవేందర్‌లు కలిసి శిక్షణ విధివిధానాలను వారికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ.. తెలంగాణ రాజధాని హైదరాబాద్, పొరుగున ఉన్న రంగారెడ్డి, మేడ్చెల్ జిల్లాల్లో ఇప్పటికే నిర్వహిస్తున్న కార్పోరేట్ విద్యా సంస్థలకు ధీటుగా, తలదన్నే విధంగా షాద్ నగర్ పట్టణంలో యువ విద్యా వేత్తలు విట్జీ ఐఐటి, నీట్,సీఏ అకాడమీ పేరుతో శిక్షణ సంస్థను ప్రారంభించి స్థానిక విద్యార్థులకు ప్రతిష్టాత్మకమైన ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ), నేషనల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఎన్ఐటీ), ప్రభుత్వ, ప్రయివేట్ మెడికల్, డెంటల్ కళాశాలల్లో ప్రవేశాలు కల్పించేందుకు నిర్వహించే నీట్ పరీక్షలకు అనుగుణంగా అత్యుత్తమ శిక్షణ ఇచ్చి విద్యార్థులను గొప్పగా తీర్చి దిద్దాలన్న ప్రయత్నం విజయవంతం అవుతుందని మంత్రులు ధీమా వ్యక్తం చేశారు. షాద్ నగర్ పట్టణంతో పాటు నియోజకవర్గ పరిధిలో ఉన్న మండలాలు, గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు ఈ అకాడమీలో ప్రవేశం పొంది తమ భవిష్యత్తును బంగారు మయంగా తీర్చి దిద్దుకోవాలని మంత్రులు కోరారు. ఎన్నో వ్యయప్రయాసలకు లోనై హైదరాబాద్‌కు పోటీగా ఐఐటీ నీట్, సీఏ కోర్సులకు అలాగే రెండేళ్ళ ఇంటర్మీడియట్‌కు అవసరమైన శిక్షణ సదరు అకాడమీ సభ్యులు ఇస్తుండడం ఎంతో అభినందనీయమని మంత్రులు కొనియాడారు. ఐఐటీ,నీట్, ఎప్ సెట్‌తో పాటు ఇంటర్ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా శిక్షణ ఇవ్వాలన్న అకాడమీ యాజమాన్య సంఘం సభ్యులను మంత్రులు అభినందించారు. షాద్ నగర్ పట్టణంలో ఏర్పాటు చేసిన విట్జీ అకాడమీ స్థానికంగా ఉన్న జూనియర్ కళాశాలలకన్నా మిన్నగా విద్యార్థులను తీర్చి దిద్దుతుందన్న విశ్వాసం తమకు ఉందన్న మంత్రులు ఈ తరహా అకాడమీ, శిక్షణా కేంద్రాల యాజమాన్యాలకు తమ ప్రభుత్వం పూర్తిగా అండగా నిలబడుతుందని హామీ ఇచ్చారు. ఐఐటీ, నీట్, సీఏ కోర్సుల్లో ప్రవేశానికి తెలంగాణ విద్యార్థులు జాతీయ స్థాయిలో ర్యాంకులు సాధించి అగ్రగామిగా నిలుస్తున్నారని వచ్చే రెండేళ్లలో విట్జీ అకాడమీలో చదివిన విద్యార్థుకు సైతం జాతీయ స్థాయి ర్యాంకుల సాధనకు పోటీ పడి విజయం సాధిస్తారన్న నమ్మకం, విశ్వాసం తమకుందని మంత్రులు చెప్పారు.

8న చౌదరిగూడెంలో కవిత బహిరంగ సభ

షాద్‌నగర్, మే 5, ప్రభాతవార్త : తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధినేత్రి కల్వకుంట్ల కవిత పాలమూరు గడ్డ మీది నుంచే రాజకీయంగా మొదటి అడుగు వేయనున్నారని ఆ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగా రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రక్షణ సేన పార్టీ స్థాపించిన తర్వాత జోగులాంబ అమ్మవారి ఆశీస్సులు తీసుకుని ముందుకు సాగుతానని ప్రకటించిన కల్వకుంట్ల కవితమ్మ అన్నట్టుగానే ఈనెల 8న ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నుంచి కృష్ణా జలాల సాధనకు శంఖారావం పూరించనున్నారు.

ఉదయం జోగులాంబ అమ్మవారిని దర్శించుకొని కవితమ్మ అదే రోజు సాయంత్రం పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టులో ప్రతిపాదించిన కేపీ లక్ష్మీ మ్మదేవిపల్లి రిజర్వాయర్ సమీపంలోని చౌదరిగూడెం వద్ద నిర్వహించే సభలో పాల్గొని ప్రసంగిస్తారని తెలియజేశారు. తెలంగాణ రాక్షన సేన (టీఆర్ఎస్) పార్టీ స్థాపించిన తర్వాత తన మొదటి ప్రాధాన్యతగా కృష్ణా జలాల సాధనకు శ్రీకారం చుట్టారని. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధించుకుని 12 ఏళ్లు గడిచిన తర్వాత కూడా కృష్ణా జలాల వినియోగంలో తెలంగాణ వెనుకబడి ఉండటానికి పాలకుల లోపభూయిష్ట విధానాలే కారణమని పలు వేదికలపై నుంచి కవితమ్మ స్పష్టం చేశారని అన్నారు. కృష్ణా, గోదావరి నీళ్లను సమర్థవంతంగా వినియోగించుకుంటూ మన బీళ్లకు మళ్లించుకునేందుకు తమ వద్ద స్పష్టమైన విధానాలు ఉన్నాయని కూడా వారు ప్రకటించారు. ఈ క్రమంలోనే కృష్ణా నీళ్ల సాధన కోసం ఉద్యమ కార్యాచరణ ప్రకటించే దిశగా అడుగులు వేస్తున్నారు అని అన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదట శంకుస్థాపన చేసిన పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు 11 ఏళ్లు గడిచిన తర్వాత కూడా 50 పనులు పూర్తి చేయకపోవడంపై జనంబాట్ల కార్యక్రమంలో ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచి ప్రాజెక్టుకు సత్వర అనుమతులు సాధించడంతో పాటు పనులు వేగంగా పూర్తి చేయించడానికి ఉద్యమ ప్రణాళిక ప్రకటించే దిశగా కవిత్మ అడుగులు వేస్తున్నారని తెలంగాణకు హక్కుగా దక్కే ప్రతి చుక్క నీటిని మన బీడు భూములకు మళ్లించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు అని పాండురంగా రెడ్డి అన్నారు.

పోలింగ్ స్టేషన్‌ల మ్యాపింగ్ కచ్చితత్వంతో ఉండాలి

-అడిషనల్ కమిషనర్ చంద్రకళ

సికింద్రాబాద్, మే 5 ప్రభావార్త: పోలింగ్ స్టేషన్ల పరిధిలో మ్యాపింగ్ పనులను వ్యవస్థబద్ధంగా పూర్తిస్థాయిలో నిర్వహించాలని జీహెచ్ఎంసీ అదనపు కమిషనర్ (ఎన్నికలు) కె. చంద్రకళ అధికారులను ఆదేశించారు. జీహెచ్ఎంసీ మెట్టుగూడ సర్కిల్ కార్యాలయంలో అధికారులతో పాటు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐర్ పమీక్షా సమావేశం జరిపారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ ప్రతీ బూత్ లెవల్ ఆఫీసర్ (బీఎల్‌)లు తప్పనిసరిగా ఇంటింటిని సందర్శించి అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో నమోదు నమోదు అయ్యేలా చర్య లు తీసుకోవాలన్నారు. ఇప్పటికే గుర్తించిన లోపాలను ఎటువంటి ఆలస్యం లేకుండా తక్షణమే సరిదిద్దాలని, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని గడువులోగా ఖచ్చితంగా పూర్తి చేయాలని ఆమే ఆదేశించారు. మొబైల్ అప్లికేషన్ ద్వారా మ్యాపింగ్ వివరాల ను ధృవీకరించి, హౌస్ ట్యాగింగ్, మ్యాపింగ్ పనులను అత్యంత ఖచ్చితత్వంతో నిర్వహించాలని అసిస్టెంట్ ఈఆర్డీలకు సూచించారు. అధనంగా అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిం చడంతో పాటు బిఎల్లు, సూపర్వైజర్ల మధ్య సమన్వయాన్ని మరిం త బలోపేతం చేయాలని ఆమే ఆదేశించారు.

ఫిర్యాదు చేసినా పట్టించుకోరేం?

కాలువ కబ్జాపై ఇరిగేషన్ అధికారుల ఆవేదన

ధారూర్, మే 5, ప్రభాతవార్త : చట్టం తన పని తాను చేసుకు పోతుందో లేదో తెలియదు కానీ, ధారూర్ మండలం రాజా పూర్‌లో మాత్రం రియల్టర్ల అక్రమ నిర్మాణాలు యథేచ్ఛగా సాగిపో తున్నాయి. ప్రభుత్వ ఆస్తులను, సాగునీటి కాలువలను కాపాడాల్సిన రెవెన్యూ యంత్రాంగం నిరక్ష ్యంగా చూస్తుంటే.. సామాన్యులకు న్యాయం అందని ద్రాక్షలాగే కనిపిస్తోందని స్థానికులు వాపోతున్నారు. రాజాపూర్ గ్రామ పరిధిలోని లక్నాపూర్ ప్రాజెక్ట్ కాలువ ఇప్పుడు రియల్టర్ల కబంధ హస్తాల్లో చిక్కుకుంది. ఫామ్ ల్యాండ్ వెంచర్ల కోసం ఏకంగా కాలువలోనే భారీ ఆర్‌సిసి పైపులు వేసి రోడ్డు నిర్మించుకున్నారు. ఇంతటితో ఆగకుండా, కాలువ పక్కన ఉండాల్సిన ప్రభుత్వ స్థలానికి ఫెన్సింగ్ వేసి తమ సొంత ఆస్తిలా ఆక్రమించుకున్నారు. దీనివల్ల ఇరిగేషన్ అధికారులు కాలువను పర్యవేక్షి ంచే అవకాశం లేకుండా పోయింది. ఈ ఉల్లంఘనలపై వార్త దినపత్రికలో ప్రచురితమైన కథనానికి ఇరిగేషన్ శాఖ అధికారులు స్పందించారు. డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తనిఖీలు చేపట్టి ధారూర్ తహసీల్దార్‌కు సమగ్ర నివేదిక సమర్పించారు. కాలువను దాటి నిబంధనలకు విరుద్ధంగా ఒక లేఅవుట్ నిర్మించినట్లు గుర్తించామని, వాహనాల రాకపోకల కోసం కాలువలో పైపులు వేసినట్లు నిర్ధారించామని ఆ నివేదికలో పేర్కొన్నారు. కాలువకు ఎడమ వైపు ఉన్న దారిని ప్రైవేట్ వ్యక్తులు కంచె వేసి అడ్డుకున్నట్లు అధికారులు నిర్ధారించారు. ఈ కాలువ లక్నాపూర్ ప్రాజెక్టులో భాగమని, అడ్డంకులను తొలగించి సాగునీటి ప్రవాహానికి ఆటంకం కలగకుండా చూడాలని స్థానిక రైతుల అభ్యర్థనలను తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు ఆయన గత నెల ఏప్రిల్ 21న తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు.

ఇరిగేషన్ కాలువలో అక్రమంగా వేసిన పైపులు. (ఇన్‌సెట్)ఆక్రమణలపై ఇరిగేషన్ అధికారులు తహసీల్దార్‌కు అందజేసిన నివేదిక

నిబంధనల ప్రకారం ఇవి తీవ్రమైన నేరాలని, వెంటనే అక్రమ పైపులను తొలగించాలని కోరారు. అయితే, ఫిర్యాదు అంది 15 రోజులు గడుస్తున్నా క్షేత్రస్థాయిలో ఎలాంటి మార్పు రాకపోవడంపై ఇరిగేషన్ అధికారులు విస్మయం వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా రెవెన్యూ ఉన్నతాధికారులు స్పందించి, ప్రభుత్వ భూ ములను, నీటి కాలువలను కబ్జాదారుల నుండి విముక్తి చేయాలని కోరుతున్నారు.

రెండురోజుల్లో తొలగిస్తాం: తహసీల్దార్

ఈ విషయమై ప్రభాతవార్త ధారూర్ తహసీల్దార్ సాజిదా బేగంను వివరణ కోరగా.. రాజాపూర్ కాలువ వివాదం తమ దృష్టిలో ఉందని స్పష్టం చేశారు. అతి త్వరలోనే కాలువలో వేసిన పైపులను, ఆక్రమంగా వేసిన ఫెన్సింగ్‌ను తొలగిస్తామన్నారు. రైతులకు సాగునీరు అందే విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని ఆమె స్పష్టం హామీ ఇచ్చారు.

రైతు సంక్షేమ పథకాల అమలుకు

అధికారులు చొరవ చూపాలి

మహేశ్వరం మార్కెట్ కమిటీ ఛైర్మన్ కృష్ణా నాయక్

కందుకూరు, మే 5, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగ అభివృద్ధికి చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మహేశ్వరం మార్కెట్ కమిటీ ఛైర్మన్ కృష్ణా నాయక్ పిలుపునిచ్చారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మంగళవారం నియోజకవర్గస్థాయి ఉద్యాన శాఖ కందుకూరు డివిజన్ కేంద్రంలో ఏర్పాటుచేసిన రైతు వారోత్సవాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు రైతులకు అందినప్పుడే ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు ప్రాధాన్యత పెరుగుతుందన్నారు. ఈ విషయంలో అధికారులు చొరవ చూపాలని కోరారు. తొలుత హార్టికల్చర్ అధికారి సౌమ్య మాట్లాడుతూ గత సంవత్సరం నుండి హార్టికల్చర్ శాఖ ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఆయిల్ ఫామ్ సాగు ఈ ప్రాంతంలో ఎక్కువగా జరుగుతోందని దీనికి ప్రభుత్వ ప్రోత్సాహకం ఎక్కువ ఉందని తెలియజేశారు. అనంతరం ఉద్యాన శాఖ ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను మార్కెట్ కమిటీ ఛైర్మన్ సందర్శించారు.

కందుకూరులో రైతు వారోత్సవాల సమావేశానికి హాజరైన ప్రజాప్రతినిధులు, అధికారులు

ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు, ఏడిఏ కందుకూరు సుధారాణి, ఏటిఏ పద్మజ, ఆమనగల్ ఏ డి ఏ శోభ, సెరికల్చర్ అధికారి సందీప్, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ యాదయ్య, డైరెక్టర్లు యుగేందర్, సురేందర్, విష్ణువర్ధన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, వ్యవసాయ శాఖ హార్టికల్చర్ శాఖ సిబ్బంది ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆత్మ కమిటి ఛైర్మన్ శంకర్‌రెడ్డి

ఆయిల్ ఫామ్‌తో అధిక లాభాలు

పెద్దేముల్, మే 5, ప్రభాతవార్త: రైతులు ఆయిల్ ఫామ్ సాగుచేసి అధిక లాభాలు పొందాలని ఆత్మ కమిటి ఛైర్మన్ శంకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం పెద్దేముల్ రైతువేదికలో నిర్వహించిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రైతు వారోత్సవాలను పురస్కరించుకొని నిర్వహించిన ఉద్యానవన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శంకర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజాప్రభుత్వం అందించే సబ్సిడి యంత్రాలను అన్ని రంగాల రైతులు వినియోగించుకోవాలని అన్నారు. రైతు సంక్షేమమే ప్రజాప్రభుత్వ ప్రధాన ధ్యేయమని అన్నారు. శాస్త్రవేత్త స్వాతి, హెచ్ఓ కమల, సర్పంచ్ డివై నర్సిములు ఏడిఏ కొమురయ్య మాట్లాడుతూ పంటల వైవిధ్యకరణ వల్ల అధిక దిగుబడి సాధ్యమవుతుందని అన్నారు. యూరియా సమతుల్య వినియోగం వల్ల మన నేల ఆరోగ్యం కాపాడవచ్చని, అధిక లాభాలు పొందవచ్చని అన్నారు. రసీదు లేకుండా విత్తనాలు, పురుగుమందులు, ఎరువులు కొనవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పవన్ ప్రీతమ్, పెద్దేముల్, బషీరాబాద్ ఎంఏఓలు, సేంద్రియ రైతు నారాయణ, తాండూరు డివిజన్ ఎఈఓలు, ఎకోఫామ్ కంపెని ప్రతినిధి సంజయ్ సోని రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రతిష్ట మహోత్సవాలు

రేగడి మామిడిపల్లి హనుమాన్ మందిరంలో పూజలు చేస్తున్న భక్తులు

పూడూరు, మే 5, ప్రభాతవార్త : పూడూరు మండలం పరిధిలోని రేగడి మామిడిపల్లి గ్రామంలో గత రెండురోజులుగా జరుగుతున్న నాభిశిల నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం హనుమాన్ మందిరంలో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుప్రభాతసేవ, ఉపనిషత్ సూకత పారాయణం, జలాధివాస విమోచనం, సామూహిక కుంకుమార్చన, మండలార్చన, శిల్ప అంగవైకల్య మూలమంత్ర బీజాక్షరహోమం, నివేదన, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వితరణ, యధాకాల పూజలు, మూర్తిహవనం, ధాన్యాదివాసం, పంచశయ్యాధివాసం, నీరాజనం, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు వేదపండితుల మంత్రోత్సరణల మధ్య జరిగాయి. సోమవారం ఆలయంలో యజ్ఞకార్యక్రమాలు నిర్వహించారు. గ్రామ సర్పంచ్, భూపతిరెడ్డి, వివిధ గ్రామాలకు చెందిన భక్తులు భారీసంఖ్యలో పాల్గొని హనుమాన్ మందిరంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయల పూజారులు హాజరైన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేయగా, ఆలయ కమిటీ అద్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. మీర్జాగూడ, ఖానాపూర్, దేవరంపల్లి, దామరగిద్ద, చెన్‌గోముల్, రేగడి మామిడిపల్లి తదితర గ్రామాల భజనమండళ్లు పాల్గొని రాకంచెర్ల శ్రీవెంకటదాసులవారి సంకీర్తనలు ఆలాపించారు. గ్రామం అంతా రామనామ స్మరణతో మార్మోగింది.

శిక్షణ ఇస్తున్న సూపర్‌వైజర్

జనగణన లెక్క పక్కాగా ఉండాలి

పెద్దేముల్, మే 5, ప్రభాతవార్త: జనగణన విధులు పకడ్బందీగా నిర్వహించాలని మండల తహసిల్దార్ వెంకటేష్ ప్రసాద్ ఆదేశించారు. పెద్దేముల్ మండల కేంద్రంలోని జడ్‌పిహెచ్ఎస్‌లో గత మూడు రోజులుగా శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ జనగణన శిక్షణ శిబిరంలో నేర్చుకున్న అంశాలను ఫీల్డ్ లోకి వెళ్ళిన తరువాత ఏ ఒక్క ఇంటిని గాని, పూరి గుడిసెను కాని, గుడిని కాని, మశీదును కాని వదలకుండా లెక్కించాలని సూచించారు. జనగణన కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా గత మూడు రోజుల నుంచి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నాయన్నారు. సూపర్‌వైజర్లు ఎన్యుమరేటర్లు పూర్తి స్థాయిలో హజరై అన్ని అంశాలను అవగాహన చేసుకుంటున్నారని తెలిపారు. ప్రతి గృహంలోనూ 34 రకాల అంశాలకు సంబంధించి వివరాలు సేకరించి నమోదు చేయాలన్నారు. ఈ శిక్షణలో సూపర్‌వైజర్లు, ఎన్యుమరేటర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టెన్త్ మెరిట్ విద్యార్థులకు సత్కారం

రంగారెడ్డి అర్బన్, మే 5, ప్రభాతవార్త : ఇటీవల విడుదలైన 10వ తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో విశిష్ట ప్రతిభ కనబరిచి అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులను ఎం ఆర్ అకాడమీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన డా. ప్రభాకర్ చౌటి మాట్లాడుతూ, విద్యార్థి జీవితంలో పదో తరగతి ఒక కీలక మలుపని, ఈ దశలో సాధించిన విజయం భవిష్యత్ లక్ష్యాలకు బలమైన పునాదిగా నిలుస్తుందన్నారు. ప్రతి విద్యార్థి తన లోని ప్రతిభను గుర్తించి, దాన్ని సరైన దిశలో మలుచుకుంటే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని వివరించారు. చదువుతో పాటు మంచి విలువలు, సామాజిక బాధ్యత కూడా అలవర్చుకోవాలని ఆయన సూచించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అభినందనలు తెలియజేస్తూ జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

నాణ్యతా ప్రమాణాల మేరకే

ధాన్యం కొనుగోళ్లు

-జిల్లా కలెక్టర్ దీపక్ తివారి

వికారాబాద్, ప్రభాతవార్త : వరిధాన్యం కొనుగోలు ప్రక్రియ నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్‌లో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను త్వరితగతిన ప్రారంభించాలని, రైతు సంక్షేమం దిశగా ప్రభుత్వం చేపట్టిన వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. రైతులు ధాన్యాన్ని తీసుకువచ్చే సమయంలో నిబంధనల ప్రకారం మట్టి గడ్డలు, తేమ ఇతర నిబంధనల ప్రకారం కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని అన్నారు. రైతుల సౌకర్యార్థం కొనుగోలు కేంద్రాలలో త్రాగునీరు, నీడ, తూకం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, గొనె సంచులు అందుబాటులో ఉంచాలని ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని తెలిపారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉండే విధంగా పరిశీలించాలని తెలిపారు. రైతులు కేంద్రాలకు తీసుకొచ్చే ధాన్యాన్ని వెంటనే తూకం వేసి, ఆలస్యం లేకుండా, రైతులు వేచి చూసే పరిస్థితి రాకుండా కొనుగోలు చేయాలని ఆదేశించారు.

కొనుగోలు చేసిన ధాన్యాన్ని తక్షణమే మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి జిల్లాలోని రైతులు ప్రభుత్వ నాణ్యత ప్రమాణాలకు లోబడి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటాచారి, డీఆర్‌డీఓ శ్రీనివాస్, డీఎస్ఓ సుదర్శన్, డీఎం సీఎస్ మోహన్ కృష్ణ, వ్యవసాయ అధికారి రాజారత్నం, మార్కెటింగ్ ఎండి రియాజ్, మార్క్ఫెడ్ అధికారి రేఖ, డిసిఓ నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

అత్యవసర చికిత్స కోసం 22 మంది రక్తదానం

పెద్దేముల్, మే 5, ప్రభాతవార్త: మార్వాడి యువమంచ్ అధ్వర్యంలో తాండూరు రక్త నిధి కేంద్రంలో 22 మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా క్యాంపు ఛైర్మెన్ అభిషేక్ అగర్వాల్, రమకాంత్ పండిత్ మాట్లాడుతూ ఈ వేసవిలో రక్త కొరత ఉండటంతో రోగుల అత్యవసర చికిత్సకు అవరోధాలు ఏర్పడుతున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో తమ అభ్యర్థనకు స్పందించి పలువురు రక్తదానం చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మంచ్ కార్యదర్శి కరన్ జౌన్, మాజీ అధ్యక్షులు అనిల్ సారడా, దినేష్ పర్థాని, జాతీయ కార్యదర్శి దినేష్ పర్తాని, జాతీయ కార్యదర్శి రోహిత్ అగర్వాల్, కోశాధికారి భరత్ దేవ్డా, మధు సోని, నితిన్ సారడా తదితరులు పాల్గొన్నారు.

హైస్కూల్ నిర్మాణ కమిటీ నియామక పత్రాన్ని ఎమ్మెల్యేకు అందజేస్తున్న సర్పంచ్ కొమ్ము కృష్ణ

సేవ చేసే అదృష్టం అందరికీ రాదు

నందిగామ, మే 5, ప్రభాతవార్త : మండల కేంద్రంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రత్యేక చొరవతో నిర్మితమవుతున్న హైస్కూల్‌కు సర్పంచ్ కొమ్ము కృష్ణ నేతృత్వంలో నిర్మాణ కమిటీని ఏర్పాటు చేశారు. పాఠశాల అభివృద్ధిలో భాగంగా ఏర్పాటుచేసిన నిర్మాణ కమిటీ సభ్యుల వివరాలను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు అందజేశారు. శాశ్వత నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టబోతున్న నందిగామ హైస్కూల్ అభివృద్ధి కమిటీ సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు. సమాజానికి సేవ చేసే అదృష్టం అందరికీ రాదని, వచ్చినప్పుడు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఎంపీఏ శంకర్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహులు, కావలి కృష్ణ, పసుల బుచ్చయ్య, ఉప సర్పంచ్ వెంకటేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీలు చంద్రపాల్ రెడ్డి, దేపల్లె కుమార్ గౌడ్, వార్డు సభ్యులు తదితరులు ఉన్నారు.

స్టీరింగ్ పట్టి..

నందిగామ మండలం అప్పారెడ్డి గూడ బిటిరోడ్డు పనులను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మంగళవారం ప్రారంభించారు. కార్యకర్తల కోరిక మేరకు ఆయన స్టీరింగ్ పట్టి బ్లాక్ తార్ రోడ్డు వాహనాన్ని నడిపి రోడ్డు వేశారు. మండుతున్న ఎండను సైతం లెక్కచేయక అభివృద్ధి పనుల్లో పాలుపంచుకున్నారు.

కాంగ్రెస్ కమిటీల నియామకం

తాండూరు, మే 5, ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ తాండూరు నియోజకవర్గ మండలాలు, పట్టణ అధ్యక్షుల నియామకానికి తెరపడింది. నియోజకవర్గంలోని నాలుగు మండలాల అధ్యక్షులతో పాటు తాండూరు పట్టణ అధ్యక్షుని పేర్లను మంగళవారం టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ ఓ ప్రకటనలో విడుదల చేశారు. తాండూరు మండల అధ్యక్షులుగా రాజ్‌కుమార్ మైల్వార్, బషీరాబాద్ మండల అధ్యక్షులుగా పట్లోళ్ల రాజవర్ధన్‌రెడ్డి, పెద్దేముల్ మండల అధ్యక్షులుగా పిన్నెముల మహిపాల్‌రెడ్డి, యాలాల మండల అధ్యక్షులుగా కుర్వ మహిపాల్, తాండూరు పట్టణ అధ్యక్షులుగా రొయ్యల నాగ రాజు నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్‌తో పాటు, స్థానిక ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

30 వేలు ఇస్తేనే అనుమతులు!

తలకొండపల్లి మే5, ప్రభాతవార్త: తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామ కార్యదర్శి శరత్ మంగళవారం ఎసిబికి చిక్కారు. గ్రామంలో భవన నిర్మాణానికి అనుమతుల కోసం ఓ వ్యక్తి దరఖాస్తు చేసుకున్నారు. గత కొన్ని రోజులుగా కార్యాలయం చుట్టూ తిప్పించుకుంటూ అనుమతులు ఇవ్వకుండా కార్యదర్శి వేధిస్తున్నారని బాధితుడు తెలిపారు. 30 వేల రూపాయలు లంచంగా ఇస్తేనే పని అవుతుందని చెప్పడంతో సదరు బాధితుడు అవినీతి శాఖ అధికారులను సంప్రదించారు. పథకం ప్రకారం వల పన్నిన ఎసిబి అధికారులు కార్యదర్శి శరత్ మంగళవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో మొదటి విడతగా 20 వేల రూపాయలు తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.డిసిపి ఏపీ ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో కార్యదర్శిని అదుపులోకి తీసుకుని అతని ఇతర ఆస్తులపై దర్యాప్తు చేస్తున్నారు.

బాలికా సాధికారతే లక్ష్యంగా స్నేహ సమ్మర్ క్యాంపులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మే 5, ప్రభాతవార్త : బాలికా సాధికారతే లక్ష్యంగా స్నేహ సమ్మర్ క్యాంపులు నిర్వహించటం జరుగుతుందని, దీనిలో కౌమార బాల బాలికల సమస్యల పరిష్కారం, పోషణ అవసరాలు, పిల్లల సంరక్షణ కౌమార బాలబాలికల సంఘాల ఏర్పాటు వంటి అంశాలపై అవగాహన కల్పించాలని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ సూచించారు. మంగళవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని మినీ మీటింగ్ హాల్‌లో సంబంధిత అధికారులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగ జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ స్నేహ సమ్మర్ క్యాంపులలో బడి మానేసిన పిల్లలను తిరిగి బడికి పంపేలా కార్యక్రమాలను చేపట్టాలన్నారు. బాల్య వివాహాల నిర్మూలన, బాల్య వివాహాల వల్ల కలిగే ఆరోగ్య,సామాజిక ప్రభావాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. ఆరోగ్యమేళా ద్వారా బాలికల ఆరోగ్య సమస్యలపై రక్తహీనతపై అవగాహన కల్పించాలన్నారు.

వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

-రైతులకు ఎంఎస్‌పి ధర రూ.2,389లు

ఘట్‌కేసర్, మే 5, ప్రభాతవార్త: రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకొని ధాన్యం విక్రయించాలని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి తెలిపారు. ఘట్‌కేసర్ సర్కిల్ ఎదులాబాద్ డివిజన్‌లో నాలుగు వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. అధికారులు అవుషాపూర్, అంకుశాపూర్‌లో సోమవారం కేంద్రాలను అందుబాటులోకి తేగా మంగళవారం మాదారం, ఎదులాబాద్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి కాంటాపై బస్తా తూకం వేసి ప్రారంభించారు. ఈసందర్భంగా రైతులకు ఏలాంటి ఇబ్బందులు కల్గకుండా ధాన్యం సేకరించాలని, ధాన్యం సేకరణ చెల్లింపులు సకాలంలో ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఏపీ అధికారులకు సూచించారు. ప్రభుత్వం రైతులకు వరిధాన్యం కనీస మద్దతు ధర ఏ గ్రేడ్ రకానికి రూ.2,389లు, సాధారణ రకానికి రూ.2,369లు ఇస్తుందని రైతులు రైస్‌మిల్లర్లను ఆశ్రయించకుండా ఘట్‌కేసర్ సొసైటా ద్వారా నిర్వహిస్తున్న కేంద్రంలోనే తమ ధాన్యాన్ని విక్రయించాలని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ సుగుణబాయి, డిసిఓ నాగలింగాచారీ,

మాదారంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి

తహశీల్దార్ భీమర్తి చంద్రశేఖర్, సొసైటీ చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి, డైరక్టర్లు రేసు లక్ష్మారెడ్డి, కొమిరెడ్డి ఉదయ్‌కుమార్‌రెడ్డి, మాజీ సర్పంచ్ నల్లోళ్ల యాదగిరి, ఏఈఓ జగదీశ్వర్, సొసైటీ సిబ్బంది రత్న జయప్రకాష్, గొంగళ్ల జయప్రకాష్, మాజీ డైరక్టర్ గాయరు విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

రైల్వేస్టేషన్ రోడ్డుపై ట్రాఫిక్‌తో ప్రజల ఇబ్బందులు

-వాహనాల పార్కింగ్‌ను నియంత్రించాలి
-పట్టించుకోని అధికారులు, పోలీసులు

ఘట్‌కేసర్, మే 5, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ డివిజన్ రైల్వేస్టేషన్ రోడ్డులో వాహనాల పార్కింగ్‌తో ట్రాఫిక్ సమస్య ఏర్పడుతున్నది. నిత్యం రద్దీగా ఉండే ఈరోడ్డుపై భారీ వాహనాలు నిలిపి ఉంటుండటంతో పాదచారులు, ద్విచక్రవాహన దారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బ్రూక్‌బాండ్ చౌరస్తా నుంచి రైల్వేస్టేషన్ రోడ్డులో పెద్దసంఖ్యలో దుకాణాలు ఉండటంతో వాహనాల రాకపోకలు అధికంగా ఉంటాయి. రైల్వేస్టేషన్‌కు వెళ్లే ప్రయాణికులు, అత్యవసరంగా వెళ్లే వాహనాలు ట్రాఫిక్‌లో చిక్కుకొని ప్రజలు అవస్థలు పడుతున్నారు.

దుకాణాల ముందు ఇష్టానుసారంగా వాహనాలను పార్క్ చేయడంతో వచ్చి పోయే వాహనాలకు ఆటంకం కల్గుతున్నది. చౌరస్తా మధ్యలో తోపుడుబండ్లు పెట్టి పండ్ల విక్రయాలు జరుపుతున్నా ఎవరు కూడా పట్టించుకోవడం స్థానికులు పేర్కొన్నారు. వీధివ్యాపారులు, పండ్ల విక్రయదారులు ఇష్టానుసారంగా ఫుట్‌పాత్‌ను ఆక్రమించి వ్యాపారాలు

ఘట్‌కేసర్ రైల్వేస్టేషన్‌లో రోడ్డు లారీ నిలిపివేయగా ట్రాఫిక్ సమస్య ఏర్పడిన దృశ్యం

నిర్వహిస్తుండటంతో వాహనదారులకు ఇక్కట్లు తప్పడం లేదు. ప్రస్తుత వేసవికాలంలో వినియోగదారులు సాయంత్రం సమయంలో కొనుగోళ్లు చేస్తుండటంతో ఈరోడ్డుపై రద్దీ అధికంగా ఉంటుంది. మున్సిపల్, పోలీసులు, ట్రాఫిక్ సిబ్బంది రైల్వేస్టేషన్ రోడ్డులో సమస్యపై దృష్టి పెట్టకపోవడంతో స్థానికులు, వాహనదారులు తిప్పలు పడుతున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి రైల్వేస్టేషన్ రోడ్డును వెడల్పు చేసి వాహనాల రాకపోకలను నియంత్రించాలని స్థానికులు కోరుతున్నారు.

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషిచేస్తా

..నూతన మండల పార్టీ అధ్యక్షులు పి.మహిపాల్‌రెడ్డి

పెద్దేముల్, మే 5, ప్రభాతవార్త: కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తల కష్టసుఖాలలో పాలుపంచుకుంటానని, పార్టీబలోపేతానికి తనవంతు కృషిచేస్తానని నూతన మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు రుద్రారం పి.మహిపాల్‌రెడ్డి అన్నారు. నూతన మండల పార్టీ అధ్యక్షులుగా ఎంపికైన సందర్భంగా మంగళవారం పెద్దేముల్ మండలం రుద్రారంలో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి తనకు పదవిని కట్టబెట్టిన పిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్, డిసిసి అధ్యక్షులు ధారాసింగ్, ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీని బలోపేతం చేసేందుకు తన శ‌క్తి వంచన లేకుండా కృషిచేస్తానని అన్నారు. ప్రతి బూత్‌స్థాయి నుంచి కార్యకర్తలను చైతన్యపరుస్తామని, కార్యకర్తలే పార్టీకి వెన్నెముక అని అన్నారు. సీనియర్ నాయకుల, ప్రజాప్రతినిధుల సలహాలు తీసుకుంటు రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం కోసం కృషిచేస్తామని అన్నారు. ప్రజల విశ్వాసం పొందడమే తమ ముఖ్యలక్ష్యమని, అందరి సహకారం కోరుతు కలిసి కట్టుగా పనిచేద్దామని పిలుపునిచ్చారు. కోటపల్లి మార్కెట్ కమిటి చైర్మెన్ అంజయ్య, ఉపాధ్యాక్షులు ఎస్.నారాయన్‌రెడ్డి మాట్లాడుతూ మహిపాలరెడ్డిని పార్టీ అధ్యక్షులుగా చేయడం హర్షణీయమని అన్నారు. మహిపాల్‌రెడ్డి క్రమశిక్షణ గల సమర్థవంతమైన నాయకుడని, ఆయన అధ్వర్యంలో పార్టీ

మాట్లాడుతున్న పి.మహిపాల్‌రెడ్డి

మరింత బలోపేతం కావడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు.కార్యకర్తలకు అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొమ్ము గోపాల్‌రెడ్డి, తట్టెపల్లి, తింసాన్‌పల్లి గ్రామ సర్పంచ్‌లు నారాయన్‌గౌడ్, చంద్రకళ, మాజీ మార్కెట్ కమిటి ఉపాధ్యక్షులు జితేందర్‌రెడ్డి, సొసైటి డైరెక్టర్ ఉప్పరి మల్లేశం, మాజీ యంపిటిసి విద్యాసాగర్, మాజీ సర్పంచ్ పి.ప్రకాశం, వెంకటయ్య, నాయకులు క్రిష్ణరెడ్డి, సాయిని శ్రీనివాస్‌రెడ్డి, బందెన్న విఠల్‌గౌడ్, మధుసుధన్‌రెడ్డి,చిత్రశేకర్, లాల్‌రెడ్డి, తట్టెపల్లి నర్సిములు ,సాబేర్, హన్మంతు, సోహెల్, రాము, ఉప్పరి వీరేశం, బండమీదిపల్లి వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

గోరక్షణకు పోలీసులు సహకరించాలి

-డిసిపి,ఎసిపిలకు విహెచ్‌పి వినతి

అత్తాపూర్ మే5 ,ప్రభాతవార్త : గోవుల రక్షణ కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని విశ్వహిందూ పరిషత్ గోరక్ష విభాగం నాయకులు పేర్కొన్నారు.మంగళవారం రాజేంద్రనగర్ డిసిపి కార్యాలయంలో డిసిపి శ్రీనివాస్ ,అడిషనల్ డిసిపి,ఎసిపి శ్రీనివాస్‌లతో పాటు అత్తాపూర్,మైలార్‌దేవ్‌పల్లి సిఐలకు విశ్వహిందూ పరిషత్.. గోరక్ష విభాగం తెలంగాఆర్యనగర్ జిల్లా ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా రాష్ట్రంలో అమల్లో ఉన్న గోవధ నిషేధ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ ప్రతినిధులు మాట్లాడుతూ.. రాష్ట్రంలో అమల్లో ఉన్న గోవధ నిషేధ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని గోవుల అక్రమ రవాణాను అడ్డుకోవడానికి ప్రత్యేక చెక్ పోస్టులు ఏర్పాటు చేయాలని గోవధకు పాల్పడే వారిపై మరియు అక్రమంగా తరలించే వారిపై నాన్‌బెయిలబుల్ కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.హిందువుల ఆరాధ్య

దైవం గోవు వాటిని రక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వం మరియు పోలీసు యంత్రాంగంపై ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్యనగర్ జిల్లా ఉపాధ్యక్షులు దీప్ యాదవ్, విశ్వహిందూ పరిషత్ ప్రతినిధులు శ్రీకాంత్,కార్తీక్,సందీప్,ఉజ్వల్,శరణ్,ప్రేమ్,నాన్ని,సామ రాహుల్ రెడ్డి,సురెడ్డి వినయ్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్ వెంకట్‌రెడ్డికి అభినందనల వెల్లువ

అలియాబాద్ మున్సిపల్ నూతన కమిషనర్ వెంకట్‌రెడ్డిని కలిసి సన్మానించిన మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు తుంకి రమేశ్,పాల్గొన్న కౌన్సిలర్లు, నాయకుల దృశ్యం

శామీర్‌పేట, మే 5, ప్రభాతవార్త: అలియాబాద్ మున్సిపల్ నూతన కమిషనర్‌గా వెంకట్‌రెడ్డి బాధ్యతలు చేపట్టటంతో ఆ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు తుంకి రమేశ్ మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించి అభినందనలు తెలియజేశారు. మంగళవారం శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ మున్సిపల్ కార్యాలయంలో నూతన కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన వెంకట్‌రెడ్డిని పలువురు కలిసి స్వాగతించి అభినందనలు తెలిపారు. దీనిలో ఆయనతో పాటు మున్సిపల్ చైర్‌పర్సన్ కె.శిరీషకృష్ణారెడ్డి, కౌన్సిలర్లు సామల జశ్వంత్‌రెడ్డి, ఎళ్ల దీపికవరప్రసాద్‌రెడ్డి, కోడూరి మౌనికదినేశ్, గురకాల దీపసాయికృష్ణయాదవ్, మేడ్చల్ ఎఎంసి డైరెక్టర్ తుంకి బిక్షపతి, పలువురు నాయకులు, తదితరులు పాల్గొని స్వాగతించారు. మున్సిపల్‌లోని వివిధ వార్డుల్లో ఉన్న సమస్యల పరిష్కారానికి, అభివృద్ధికి నూతన కమిషనర్ వెంకట్‌రెడ్డి కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తూ తమ పూర్తి సహకారం ఉంటుందని పలువురు పేర్కొన్నారు. పాల్గొని స్వాగతించిన ప్రజాప్రతినిధులకు, నాయకులకు కమిషనర్ వెంకట్‌రెడ్డి దన్యవాదాలు తెలియజేశారు.

ఆర్‌ఓబి పనులు ప్రారంభించకుంటే కాంగ్రెస్‌కు రాజీనామా

బిఆర్‌ఎస్ నాయకులు రాజీనామా చేస్తారా..'?

ఘట్‌కేసర్, మే 5, ప్రభాతవార్త: ఘట్‌కేసర్‌లో నిర్మిస్తున్న రైల్వేవంతెన పనులు 20 రోజుల్లో తిరిగి ప్రారంభించకుంటే కాంగ్రెస్‌పార్టీకి రాజీనామా చేస్తానని బీఆర్‌ఎస్‌పార్టీ నాయకులు కూడా తమ పార్టీకి రాజీనామా చేసి పోరాటానికి సిద్దం కావాలని మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరియాదవ్ సవాల్ విసిరారు. ఘట్‌కేసర్‌లో మంగళవారం ఆయన తన అనుచరులతో కలిసి మాట్లాడుతూ ఆర్‌ఓబి పూర్తి చేయాలనే డిమాండ్‌తో ఈనెల 11న అమరణ దీక్ష చేయాలని నిర్ణయించగా తన అనుచరవర్గం కాంగ్రెస్‌పార్టీకి రాజీనామా చేస్తామని మేడ్చల్ డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేష్‌యాదవ్‌ను కలిసి అల్టిమేటం ఇవ్వడంతో ఆయన జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీధర్‌బాబుతో చర్చించి ఆర్‌ఓబి పెండింగ్ బిల్లు రూ.4.18 కోట్లు విడుదల చేయిస్తామని హామీ ఇవ్వడంతో దీక్షను వాయిదా వేశామని తెలిపారు. బీఆర్‌ఎస్‌పార్టీ 9 సంవత్సరాల పాటు అధికారంలో ఉన్నప్పటికి మల్లారెడ్డి మంత్రిగా, స్థానిక ఎమ్మెల్యేగా ఉంటూ వంతెన నిర్మాణం పూర్తి చేయడంతో విఫలమయ్యారని విమర్శించారు. మల్లారెడ్డి చొరవతోనే వంతెన పెండింగ్ బిల్లు విడుదల చేశారని బీఆర్‌ఎస్‌పార్టీ నాయకులు సోషల్‌మీడియాలో గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. 20 రోజుల్లో వంతెన బిల్లు విడుదల చేయకున్నా పనులు తిరిగి ప్రారంభించకుంటే కాంగ్రెస్‌పార్టీకి రాజీనామా చేసి వంతెన పూర్తి కోసం ప్రత్యక్ష పోరాటం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. బీఆర్‌ఎస్‌పార్టీ నాయకులు కూడా వంతెన బిల్లు రాకుంటే పనులు

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ సర్పంచ్ యాదగిరియాదవ్

పూర్తి చేయకుంటే రాజీనామా చేసేందుకు సిద్దంగా ఉండాలని ఆయన డిమాండ్ చేశారు. బీఆర్‌ఎస్‌పార్టీ నాయకులు పేరు కోసం వంతెన అంశాన్ని వాడుకుంటూ ప్రజలను మధ్యబెడుతూ తమ రాజకీయపబ్బం గడుపుకుంటున్నారని ఆయన విమర్శించారు. వంతెన పూర్తి కాకుంటే అన్ని వర్గాలు కలిసి ముందుకు వచ్చి పోరాటం చేయాలని మాజీ సర్పంచ్ యాదగిరియాదవ్ పిలుపునిచ్చారు. ఈసమావేశంలో కేశవపట్నం అంజనేయులు, నాగభూషణంచారీ, గోరకంటి రవీందర్, సార శ్రీనివాస్‌గౌడ్, శివరాత్రి సురేశ, హరీష్‌రావు, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

ఉమామహేశ్వర దేవాలయ కమిటీ ఎన్నిక

ఘట్‌కేసర్, మే 5, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ సర్కిల్ ఎదులాబాద్ డివిజన్

ఆలయ చైర్మన్‌గా ఎన్నికైన సుదర్శన్‌రెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

అవుషాపూర్ ఉమామహేశ్వరస్వామి దేవాలయ కమిటీని మంగళవారం ఎంపిక చేశారు. ఆలయ ఆవరణ లో జరిగిన సమావేశంలో స్థానికులు చర్చించి నూతన కమిటీని ఏకగ్రీవం గా ఎన్నుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్‌గా కొట్టి సుదర్శన్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా మెగోటి వెంకటేశ్, ప్రధాన కార్యదర్శిగా కందకట్ల సుధాకర్‌రెడ్డి, కోశాధికారిగా ఎలుసాని అయిలయ్యయాదవ్, సభ్యులుగా గోరకంటి మాడెల్, ఆముదాల సతీష్, చిలుకమారి మహేశ్, ధీరావత్ బుక్షాలునాయక్, సలహాదారులుగా పన్నాల మల్లారెడ్డి, డొంకెని బిక్షపతిగౌడ్, ఏనుగు లక్ష్మారెడ్డి, పన్నాల ప్రతాపరెడ్డి, ఏనుగు మచ్చేందర్‌రెడ్డిలను ఎంపిక చేశారు. ఈసందర్భంగా నూతన చైర్మన్ సుదర్శన్‌రెడ్డిని శాలువాతో సన్మానించారు.

కేబినెట్ నిర్ణయంపై

బైలు కమ్మర సంఘం నాయకుల హర్షం

కొడంగల్,మే 5ప్రభాతవార్త: సంచార,అర్ధసంచార జాతుల (డీఎన్‌టి) సంక్షేమం,గుర్తింపు కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్య లపై బైలు కమ్మర సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు.బిసి ఎలో ఉన్న సంచార జాతి కులాలను రాష్ట్ర క్యాబినెట్ డిన్‌టి సర్టిఫికెట్ జారీ చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి వారు కృతజ్ఞతలు తెలిపారు.అందులో భాగంగా మంగళవారం స్థానిక అంబేద్కర్‌చౌరస్తాలో సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి వారు పాలా భిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మోహన్ చవాన్ మాట్లాడుతూ తమ జాతుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉండటం సంతోషకరమని అన్నారు.కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు సూర్యవంశీ,నారాయణ సలోంకి,శివాజీ సలోంకి,క్రిష్ణ సలోంకి,బిమయ్య సలోంకీ,కొడంగల్ బైలు కమ్మర సంఘం అధ్యక్షులు అనంద్ పవర్,జనరల్ సెక్రటరీ శివాజీ చవాన్,విజయ్ పవర్,సంజు పవర్,బాబు చవాన్ తదితరులు పాల్గొన్నారు.

భూభారతీ పెండింగ్ దరఖాస్తులను పూర్తి చేయాలి

ఘట్‌కేసర్, మే 5, ప్రభాతవార్త: భూభారతీ ధరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఘట్‌కేసర్ తహసీల్ కార్యాలయాన్ని మంగళవారం ఆయన అకస్మిక తనిఖీ చేశారు. ఈసందర్భంగా కీసర ఆర్‌డిఓ రాజేష్‌కుమార్, ఘట్‌కేసర్ తహశీల్దార్ భీమర్తి చంద్రశేఖర్‌తో కలిసి సాదాబైనామా, భూభారతి పెండింగ్ అప్లికేషన్లను పరిశీలించి సమీక్ష జరిపారు. తెలంగాణ ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన భూమి రికార్డుల సమగ్ర భూభారతిలో ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి పలు సూచనలు చేశారు. పెండింగ్ ధరఖాస్తులను త్వరిత గతిన పూర్తి చేయాలని, పెండెన్సీకి కారణాలపై ఆయన ఆరా తీశారు. ఈసందర్భంగా సాధాబైనామా, భూభారతి రికార్డులను ఏసీ క్షుణ్ణంగా పరిశీలించి సీనియర్ అసిస్టెంట్ ఆదిత్యను అడిగి వివరాలు తెలుసుకున్నారు.

ఘట్‌కేసర్ తహసీల్ కార్యాలయంలో సమీక్ష జరుపుతున్న అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి

గుర్తుతెలియని మృతదేహం లభ్యం

అత్తాపూర్ మే5 ,ప్రభాతవార్త : గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన రాజేంద్రనగర్ పోలీసు స్టేషన్ పరిధిలోని చోటుచేసుకుంది.పోలీసుల వివరాల ప్రకారం...ఆరాంఘర్ నుండి మెహిదీపట్నం వెళ్లే రోడ్డు మార్గంలోని పిల్లర్ నెంబర్ 243 వద్ద గుర్తుతెలియని వ్యక్తి మృతి చెంది ఉండడాన్ని సమాచారం రావడంతో ఘటన స్థలానికి చేరుకొని పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని ఉస్మానియాకు తరలించారు.ఎవ్వరైనా మృతి చెందిన వ్యక్తికి సంబంధించిన వాళ్లు ఉంటే రాజేంద్రనగర్ పోలీసులు సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

వృద్ధులను మాయ మాటలతో మోసం చేస్తున్న పాత నేరస్తుడు అరెస్ట్

చార్మినార్,మే 5 ప్రభాతవార్త : వృద్ధురాలిను మాయమాటలతో నమ్మించి చెవి కమ్మలు తీసుకుని పారిపోయిన పాత నేరస్థుడిని హుస్సేనీఆలం పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. నిందితుడివద్ద చెవి కమ్మలను స్వాధీనం చేసుకున్నారు. హుస్సేనీఆలం ఇన్‌స్పెక్టర్ ఆంజనేయులు కథనం ప్రకారం... పాతబస్తీకి చెందిన ఇమ్రాన్ (32) ఫత్తేదర్వాజ ప్రాంతంలో నివాసం ఉంటున్నాడు.కాగా బస్తీలలో ఒంటరిగా ఉన్న వృద్ధులతో ఇమ్రాన్ పరిచయం చేసుకుని మాయమాటలు చెప్పి వారి వద్ద ఉన్న బంగారం ఆభరణాలు,డబ్బులను దోచుకుని పారిపోతుంటాడు.కాగా కొద్ది రోజుల క్రితం ఘాన్సీ బజార్ కోకరి వాడిలో ఓ వృద్ధురాలికి మాయమాటలు చెప్పి చెవి కమ్మలను తీసుకుని పారిపోయాడు.మంగళవారం పోలీసులు ఇమ్రాన్‌ను అదుపులోకి తీసుకుని అతని వద్ద నుంచి చెవి కమ్మలు స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. నిందితుడు ఇమ్రాన్‌పై పలు పోలీస్ స్టేషన్లలో ఎనిమిది కేసులు ఉన్నాయని ఇన్‌స్పెక్టర్ ఆంజనేయులు తెలిపారు.

అనుమానాస్పదంగా తిరుగుతున్న యువకుడికి జైలు

చాంద్రాయణగుట్ట, మే 5, ప్రభాతవార్త : అనుమానాస్పదం గా తిరుగుతున్న ఒక యువకుడికి కోర్టు రెండు రోజుల జైలు శిక్ష విధించింది. చాంద్రాయణగుట్ట ఇన్‌స్పెక్టర్ ఆర్.గోపి కథ నం ప్రకారం... జీ.ఎం.కాలనీ నివాసి, సెల్స్‌మెన్ మహ్మద్ అయాన్ (18) స్థానికంగా అనుమానాస్పదస్థితిలో సంచరిసున్నాడు. పోలీసులు అతనిని అదుపులోకి తీసుకొని విచారించగా పొంతలేని సమాధానాలు ఇచ్చాడు. అతనిపై ఈ పెట్టీ కేసు నమోదు చేసి నాంపల్లిలోని ఎస్.ఎం.ఎం.కోర్టు ముందు హాజరు పరిచారు. కేసును విచారించిన న్యాయమూర్తి అయాన్‌కు రెండు రోజులు జైలుశిక్ష విధించారు. కేసును ఎస్సై చంద్రారెడ్డి దర్యాప్తు చేస్తున్నారు.

మద్యం బాటిళ్లను విక్రయిస్తూ పట్టుబడ్డ బిటెక్ విద్యార్థి

సైఫాబాద్, మే 5 ప్రభాతవార్త: ఛండిగడ్‌లో బిటెక్ చదువుతున్న తెలంగాణ విద్యార్థి తక్కువ ధరలకు మద్యం ఖరీదు చేసి హైదరాబాద్‌లో విక్రయిస్తూ పట్టుబడ్డ సంఘటన వెలుగు లోకి వచ్చింది. సికింద్రాబాద్ ఎక్సైజ్ డిటిఎఫ్ బృందం మాటువేసి అతను మద్యం అమ్ముకాలకు యత్నిస్తున్న సమయంలో పట్టుకుంది. మనకాల చరణ్ (22) అనే విద్యార్థి ఛండిగడ్‌లో బిటెక్ చదువుతూ చదువులకు అవసరమైన డబ్బులు లేకపోవడంతో తోటి స్నేహితుల సూచనల మేరకు ఈ అక్రమ మార్గాన్ని ఎంచుకున్నారని డిటిఎఫ్ సిఐ సౌజన్య తెలిపారు. అతని వద్ద నుంచి 50 వేల రూపాయల విలువ గల జానీ వాకర్, చివాస్ రీగ్ బ్రాండ్ల బాటిళ్లను బృందం స్వాధీనం చేసుకుంది. నిందితుడిని మద్యం బాటిళ్ళతో సహా నారాయణగూడ ఎక్సైజ్ స్టేషన్‌కు అప్పగించామని ఎఈఎస్ శ్రీనివాసరావు తెలిపారు.

ఎస్ఎస్‌సి టాపర్‌కు సన్మానం..నగదు బహుమతి

ఘట్‌కేసర్, మే 5, ప్రభాతవార్త: పదవతరగతి పరీక్షల్లో ఘట్‌కేసర్ మండల టాపర్‌గా నిలిచిన విద్యార్థిని యామినిని ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో సన్మానించి నగదు బహుమతిని అందజేశారు. ఘట్‌కేసర్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం బాలాజీ నగర్‌కు చెందిన విద్యార్థిని యామిని ఎస్ఎస్‌సీ పరీక్షల్లో 600 మార్కులకు గాను 576 మార్కులు పొంది ప్రభుత్వ పాఠశాలలో మొదటి స్థానం సాధించింది. ఈసందర్భంగా ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు లింగాల భూపాల్ ఆధ్వర్యంలో యామినిని శాలువాతో సన్మానించి రూ.3,100లు నగదు బహుమతిని ఇంచార్జ్ ఎంఈఓ రాములు చేతుల మీదుగా అందజేశారు. విద్యార్థిని యామిని తల్లిదండ్రులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి శాలువాతో సన్మానించారు.

మండల టాపర్‌ను సన్మానించి నగదు బహుమతిని అందజేస్తున్న దృశ్యం

10న ప్రధాని సభ

...ఆలయంలో అర్చన హారతి

అత్తాపూర్ మే5 ,ప్రభాతవార్త : ఈనెల10 సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్‌లో జరిగే ప్రధాని నరేంద్రమోడీ సభ విజయవంతం కావాలని దేవాలయాలలో మహిళ బిజెపి నేతలు పూజలు చేశారు. మోడీ మూడోసారి ప్రధానమంత్రి అయిన తరువాత మొదటి సారి నగరానికి వస్తున్న సందర్భాంగా రాష్ట్ర కార్యాలయ సూచన మేరకు శుక్రవారం నరేంద్ర మోడీ, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని రాజేంద్రనగర్ మహిళ మోర్చా జనరల్ సెక్రటరీ బర్కల స్వప్న రెడ్డి ఆధ్వర్యంలో మల్కి దాస్ హనుమాన్ దేవాలయం, హైదరుగుడ మరియు ఏనుగుల మైస్సమ్మ దేవాలయం నాలాంద నగర్ ఏ జి కాలనీలో మహిళ కార్యకర్తలతో అర్చన హారతి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పరేడ్ గ్రౌండ్‌లో జరిగే బహిరంగ సభకు అధిక సంఖ్యలో బిజెపి నేతలు పాల్గొనాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సులాగే వెంకటేష్ ,పసుపుల సందీప్ ముదిరాజ్ ,వనిత రెడ్డి ,నాగమణి శ్రీనివాస్ రెడ్డి ,మల్లేష్ చారి ,కాడెం శ్రీనివాస్ ,తదితరులు పాల్గొన్నారు.

ఘట్‌కేసర్‌లో ఆందోళన నిర్వహిస్తున్న బిజెపి నాయకులు

కాంగ్రెస్, బిఆర్‌ఎస్ ప్రభుత్వాల నిర్లక్ష్యంతోనే ఆర్‌ఓబి జాప్యం

ఘట్‌కేసర్, మే 5, ప్రభాతవార్త: గత 17 సంవత్సరాలుగా అధికారంలో కాంగ్రెస్, బీఆర్‌ఎస్ ప్రభుత్వాలు ఘట్‌కేసర్ రైల్వేవంతెనను పూర్తి చేయడంలో ఘోరంగా విఫలం కాగా ఇరుపార్టీల నాయకులు పేరుకోసం పాకులాడుతూ డ్రామాలు ఆడుతున్నారని బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు-ఘట్‌కేసర్ మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి విమర్శించారు. ఘట్‌కేసర్‌లో మంగళవారం డివిజన్ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో రైల్వే వంతెన పిల్లర్ల వద్ద నిరసన తెలిపారు. మంత్రిగా ఉన్న సమయంలో మల్లారెడ్డి వంతెనపై నిర్లక్ష్యం చేసి ఇప్పుడు ఆర్‌ఓబి బిల్లు చెల్లించాలని, నిధులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని వేడుకోవడం విడ్డూరంగా ఉందని వారు పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఓటర్ల పత్రాలను కుదువ పెట్టుకొని డబ్బులు పంచే మల్లారెడ్డి మాఇళ్ల, ప్లాట్ల డాక్యుమెంట్లు ఇస్తాం వాటిని తీసుకొని వంతెనకు డబ్బులు ఇచ్చి పూర్తి చేయించండి అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ వినూత్న నిరసన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి చెల్లక శ్రీధర్, ఉపాధ్యక్షులు పడిగెం వీరేశం, యువమోర్చ అధ్యక్షులు కొమ్మిడి విక్రాంత్‌రెడ్డి, ఓబీసీ మోర్చ అధ్యక్షులు దాసరి బాల్‌నర్సింహ్మ, కోశాధికారి పవన్‌సింగ్, నాయకులు దేశం అభిమన్యుగౌడ్, పల్లె అంజనేయులు, లంబ పవన్, శోభన్‌బాబు, గుండె నరేశ్, రమేశ్‌నాయుడు, బూత్ అధ్యక్షులు కంది ప్రవీణ్, నర్సింహ్మారెడ్డి, ఆకుల పద్మ, చంద్రకళ, మమతశర్మ, బిల్లా సాయి, శ్యామ్‌రెడ్డి, సాయిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మా అన్న ఎమ్మెల్సీ.. నీ అంతు చూస్తా!

జూబ్లీహిల్స్, మే 5, ప్రభాతవార్త: మా అన్న ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్.. నీ అంతు చూస్తానం టూ ఒక మహిళను బెదిరించిన వ్యక్తిపై బంజారాహిల్స్ ఠాణా లో కేసు నమోదైంది. బంజారాహిల్స్ పోలీసుల కథనం ప్రకా రం.. దిల్‌సుఖ్‌నగర్ ఇంద్రానగర్‌కు చెందిన కల్వల శోభ(38) ఒక ప్రకటన సంస్థలో పనిచేస్తున్నారు. గత కొన్ని రోజులుగా ఎన్ఆర్ డిజిటల్స్‌కు చెందిన విజయ్ రెడ్డి, మరికొందరు ఆమెతో అసభ్యంగా, దూషణాత్మకంగా మాట్లాడుతూ మానసి కంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఇటీవల అక్రమ ప్రకటన బోర్డులపై ట్విట్టర్‌లో పోస్టు చేయడంతో పాటు లోకాయుక్తకు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో, ఆ ఫిర్యాదును వెనక్కి తీసుకో వాలని వారు ఒత్తిడి తెచ్చారు. ఏప్రిల్ 29న బంజారాహిల్స్‌లోని హాజీ అలీ జ్యూస్ పాయింట్ వద్ద తన మేనేజర్ సలీం తో కలిసి ఉన్న సమయంలో రాజ్‌కుమార్ అనే వ్యక్తి ద్వారా విజయ్ రెడ్డి పరిచయం అయ్యాడని, ఈ సందర్భంగా తనపై జరుగుతున్న తప్పుడు ప్రచారం గురించి ప్రశ్నించగా, నీ అం తం చూస్తా అంటూ బెదిరించాడు. తన అన్న ఎమ్మెల్సీ బ ల్మూర్ వెంకట్ మద్దతు తనకు ఉందని బెదిరింపులకు దిగా డు. ఈ మేరకు బంజా రాహిల్స్ పోలీసులు బీఎన్ఎస్ సెక్షన్ 79, 351(2) కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నేత్రపర్వంగా సాగిన శ్రీవారి గజవాహన సేవ

చిక్కడపల్లి, మే 5 ప్రభాతవార్త: చిక్కడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వా మివారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం శ్రీనివాసుడు గజ వాహనసేవలో భక్తులకు దర్శనమిచ్చారు. పాంచరాత్రాగమ శాస్త్రోక్తంగా క్షేత్రసాంప్రదాయంగా అలయం వ్యవస్థాపక వంశీయులు అలయం వ్యవస్థాపక వంశీ యులు జి.శ్రీనాథ గౌడ్-కీర్తి దంపతులు, సహాయ కమీషనర్ వి.అంబుజ ఆధ్వర్యంలో జపహోమ, పూజ, అర్చనాది సేవలతో ధార్మిక ఆధ్యాత్మిక వాతావరణంలో ఈ ఉత్సవాలు జరుగుతున్న విషయం తెలిసిందే. ఉత్సవాల్లో భాగంగా సుప్రభాతసేవ, బిందె తీర్థం, హవనము, బలిహరణము, బాల భోగము, మంత్రపుష్పం, తీర్థప్రసాదాన్ని భక్తులకు అందించారు. అనంతరం మహానివేదన, మంత్రపుష్పం పూర్తయిన తర్వాత వేదపారాయణము, ద్రావిడ ప్రబంధము భేరి పూజ, మహానివేదన అనంతరం గజవాహనసేవ జరిగింది.



హోమాది కార్యక్రమాలను నిర్వహిస్తున్న వేదపండితులు

యంనంపేట్‌లో తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేస్తున్న బిఆర్ఎస్ నాయకులు.

తాగునీటి సమస్యను పరిష్కరించాలి

ఎమ్మెల్యేకు బిఆర్ఎస్ నాయకుల వినతి

ఘట్‌కేసర్ రూరల్, మే 5, ప్రభాత వార్త: పోచారం డివిజన్ యంనంపేట్‌లో నెలకొన్న తాగునీటి సమస్యను తీర్చాలని కోరుతూ స్థానిక ఎమ్మెల్యే మల్లారెడ్డికి బిఆర్ఎస్ నాయకులు మంగళవారం వినతి పత్రం అందజేశారు. పోచారం డివిజన్‌లోని పలు గ్రామాల్లో తాగునీటి బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, నర్రి కాశయ్య, మీసాల రాజేశ్, లక్ష్మణ్ ముదిరాజ్, అశోక్ ముదిరాజ్, శశిధర్ రెడ్డి, రామకృష్ణ చారి తదితరులు ఎమ్మెల్యేను కలిసి వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు.

"అనగనగా ఓ ఉత్తరం" ఆల్బమ్ సాంగ్‌కు మూడు అవార్డ్స్

అవార్డు అందుకుంటున్న దృశ్యం

షాద్‌నగర్, మే 5, ప్రభాతవార్త : టాలీవుడ్ క్రియేటివ్ డైరెక్టర్స్ అసోసియేషన్ హైదరాబాద్ వారు దాసరి నారాయణ రావు జయంతి డైరెక్టర్స్ డే సందర్భంగా టాలీవుడ్ దాసరి ఫిల్మ్ అవార్డ్స్ 2026పేరు మీద నిన్న హైదరాబాద్ రవీంద్ర భారతి పైడి జయరాజ్ హాల్ నిర్వహించిన దాసరి ఫిలిం అవార్డ్స్ 2026 పోటీలలో ఆఫ్రోజ్ షేక్ కలస పాడు నిర్మాతగా నిర్మించిన చక్కని సందేశాత్మక ఆల్బమ్ సాంగ్ అనగనగా ఓ ఉత్తరం మూడు అవార్డ్స్ అందుకుంది. ఉత్తరం మనిషి జీవితంతో పెనవేసుకున్న మధుర జ్ఞాపకాలను, అనుభూతులను గుర్తుకు తెచ్చే చక్కని పాటను యం. డి రఫీ వ్రాయగా దానికి చక్కని దృశ్య రూపాన్ని దర్శకులు ఆదిత్య వంశీ రూపొందించారు. టాలీవుడ్ క్రియేటివ్ డైరెక్టర్స్ అసోసియేషన్ సంస్థ డైరెక్టర్ మోహన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవార్డ్స్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఘర్షణ శ్రీనివాస్ ఫిలిం డైరెక్టర్, వీ సముద్ర ఫిలిం డైరెక్టర్, డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక శాఖ డైరెక్టర్ గారు మరియు శ్రీ సత్యానంద్ రిటైర్డ్ తహసీల్దార్ పలువురు ప్రముఖులు హాజరై బహుమతులను అందించారు. ఉత్తరం సాంగ్‌కు అవార్డ్స్ లభించడంపట్ల అందులో పాల్గొని అవార్డ్ అనుకున్న టీ.వీ.రంగయ్య మిగతా సభ్యులను షాద్ నగర్ సంస్కార భారతి జిల్లా గౌరవాధ్యక్షులు రంగనాథం అధ్యక్షులు సింగారం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి శివ మాస్టర్ బిజుగం రమేష్, రంగారెడ్డి పలువురు కళాకారులు అభినందనలు తెలియజేశారు.

కిశోర బాలికలకు ఆవగాహన అవసరం

సర్పంచ్ నర్సింలు యాదవ్

కిశోర బాలికలకు అవగాహన

కుల్కచర్ల,మే, 5 ప్రభాతవార్త: కిశోర బాలికలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించడంలో తల్లితో పాటు అంగన్‌వాడి కార్యకర్తలు బాధ్యత వహించాలని సర్పంచ్ నర్సింలు యాదవ్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని రాంరెడ్డిపల్లి గ్రామంలో కోశోర బాలికల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నర్సింలు యాదవ్ మాట్లాడుతూ..ప్రస్తుత పరిస్థితులలో నేటి ఆహార అలవాట్ల కారణంగా పదేళ్ల దాటిన బాలికల్లో రుతుస్రావం ప్రారంభమవుతోందనారు. బాలికల్లో అవగాహన పెంచడం తల్లితో పాటు, అంగన్‌వాడి కార్యకర్తలు బాధ్యత తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లక్ష్మయ్య గౌడ్, మహిళ సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తాం

పరిగి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకట్ రాములు

పరిగి, మే 5 ,ప్రభాతవార్త: వికారాబాద్ జిల్లా , పరిగి మండల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని,ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి సూచనలతో పార్టి నియమావళిని పాటిస్తూ ,కార్యకర్తలకు అందుబాటులో ఉంటానని పరిగి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకట్ రాములు తెలిపారు. పరిగి మండల పార్టీ నూతన అధ్యక్షుడి గా అవకాశం కల్పించినందుకు మంగళవారం ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి, కృతజ్ఞతలు తెలిపారు.. డిసిసి అధ్యక్షులు ధారాసింగ్,రాష్ట్ర కమిటీకీ తెలిపారు.పార్టీలో అందరిని కలుపుకొని పని చేయాలని ఎమ్మల్యే వారికి సూచించారు.

ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డితో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకట్ రాములు

పరిగిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తాం

పరిగి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి

పరిగి, మే 5 ,ప్రభాతవార్త: పరిగి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని,ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి సూచనలతో, పార్టీ నియమాలను పాటిస్తామని పరిగి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి తెలిపారు. పరిగి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా బాధ్యతలను ఇచ్చినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గౌరవ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమా ర్ గౌడ్,డిసిసి అధ్యక్షులు ధారాసింగ్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి సూచనలను, ఆదేశాలను పాటిస్తూ, మాజీ అధ్యక్షులు ఎర్రగడ్డ పల్లి కృష్ణ సలహాలను తీసుకుంటూ, పరిగి పట్టణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల మార్గదర్శకత్వంతో, మహిళా నాయకురాల్లు, యువజన కాంగ్రెస్ నాయకుల సహాయ సహకారాలతో కాంగ్రెస్ పార్టీ పథకాలను గడపగడపకు చేరవేస్తామని రామకృష్ణారెడ్డి తెలిపారు.

ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డితో పరిగి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామ కృష్ణారెడ్డి

అంబేద్కర్ విగ్రహవిష్కరణను జయప్రదం చేయండి

కొడంగల్,మే 5,ప్రభాతవార్త: కొడంగల్ మండల పరిధిలోని అప్పాయిపల్లి(ఎర్రన్‌పల్లి)లో బుధవారం జరిగే డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహవిష్కరణను జయప్రదం చేయాలని ప్రజా సంఘాల నాయకులు పిలుపునిచ్చారు.మంగళవారం కొడంగల్‌లో అంబేద్కర్ సంఘం నియోజకవర్గ అద్యక్షులు యు.రమేష్‌బాబు,బీసీ సంఘం అద్యక్షులు భీమరాజు,డివిఎంసీ మెంబర్ కే.దస్తప్పలు మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని అన్నా గ్రామాల నుంచి ప్రజా సంఘాల నాయకులు,అంబేద్కర్ సంఘాల నాయకులు, అంబేద్కర్ ఐడి యాలజిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయ ప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో సాయిలు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రజా సంఘాల నాయకులు

వర్షాధార ప్రాంతాల్లో సూక్ష్మ సేధ్యం తప్పనిసరి

,,డ్రిప్,స్ప్రింక్లర్స్ పరికరాలపై 90శాతం సబ్సిడీ
.. మేడ్చల్ జిల్లా ఉద్యానవన శాఖ అధికారి బి.శ్రీధర్

అలియాబాద్ రైతువేదికలో జరిగిన మేడ్చల్ నియోజకవర్గ స్థాయి రైతు వారోత్సవం ఉద్యానపంటలపై అవగాహన కల్పిస్తున్న మేడ్చల్ జిల్లా ఉద్యానవన శాఖ అధికారి బి.శ్రీధర్,పాల్గొన్న మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు, ఉద్యానవన శాస్త్రవేత్తలు,రైతులు తదితరుల దృశ్యం

రైతువేదికలో జరిగిన మేడ్చల్ నియోజకవర్గ స్థాయి రైతు వారోత్సవంలో పాల్గొన్న రైతుల

శామీర్‌పేట, మే 5, ప్రభాతవార్త: రైతులు ఉద్యానవన శాఖకు సంబంధించిన పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, వర్షాధార ప్రాంతాల్లో సూక్ష్మసేధ్యం (డ్రిప్) తప్పనిసరి అని, 90శాతం సబ్సిడీపై డ్రిప్, స్ప్రింక్లర్స్ పరికరాలు పంపిణీ చేయటం జరుగుతుందని మేడ్చల్ జిల్లా ఉద్యానవన శాఖ అధికారి బి.శ్రీధర్ తెలిపారు. ఉద్యానవంటలు కూరగాయలు, పండ్లు తోటల పెంపకం, పూల సాగు,ఔషధ మొక్కల సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. మంగళవారం శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ రైతువేదికలో మేడ్చల్ నియోజకవర్గ స్థాయి రైతు వారోత్సవంలో భాగంగా ఉద్యాన పంటలపై జరిగిన రైతుల అవగాహన సదస్సు జిల్లా ఉద్యానవన శాఖ అధికారి బి.శ్రీధర్ ఆధ్వర్యంలో జరిగింది. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా మే 4నుంచి 9వరకు జిల్లా వ్యాప్తంఆ రైతు వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. అయితే ప్రత్యేకంగా సంబంధిత శాస్త్రవేత్తలు పాల్గొని ఉద్యాన శాఖ పంటలు కూరగాయలు, పండ్లు తోటల పెంపకం, పూల సాగు, ఔషధ మొక్కల సాగు వివిధ రకాల పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యానవన శాఖ అధికారి బి.శ్రీధర్ మాట్లాడుతూ సాంప్రదాయ పంటలతో పాటు కూరగాయలు, పండ్ల తోటల పెంపకం, పూలసాగు, ఔషధ మొక్కల సాగు ద్వారా రైతులు అధిక ఆదాయం పొందవచ్చని అన్నారు. ఈ సదస్సులో పంట మార్పిడి, ఉద్యాన పంటల సాగు విస్తరణ, సూక్ష్మసేద్యం, సమీకృత వ్యవసాయ విధానాలపై రైతులకు శాస్త్రవేత్తలు అవగాహన కల్పించారు.డ్రిప్,స్ప్రింక్లర్స్ పరికరాలపై 90శాతం సబ్సిడీ ఉన్నందున రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఫాలిహౌస్, షెడ్‌నెట్స్, ప్రాసెసింగ్ యూనిట్స్ ఏర్పాటు, ప్రకృతి వ్యవసాయంపై నిపుణులు వివరించారు. శాస్త్రవేత్త డాక్టర్ శైలజ తేనేటీగల పెంపకంపై వాటి ప్రాముఖ్యతను రైతులకు వివరించారు.

ఉద్యానవనశాఖ జాయింట్ డైరక్టర్ సంగీతలక్ష్మి పంటల మార్పిడి గురించి ఉద్యాన పంటల పథకాలను సద్వినియోగం చేసుకోవాలని వివరించారు. అలియాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ కె.శిరీషకృష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న ఉద్యానవనశాఖకు సంబంధించి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. మూడుచింతలపల్లి మున్సిపల్ చైర్మన్ జాము రవి మాట్లాడుతూ రైతులు వ్యవసాయంలో, ఉద్యానవన పంటల సాగులో ఆధునికతను అవలంభించాలని రైతులకు సూచించారు. ఈ రైతు వారోత్సవ సదస్సులో నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి సుమారు 250మంది రైతులు, ప్రజాప్రతినిధులు, ఉద్యానవన, వ్యవసాయశాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. రైతులకు ఉద్యానవన పంటలకు సంబంధించి కరపత్రాలు, సబ్సిడీ వివరాలను తెలియజేశారు. రైతుల సందేహాలకు వారు నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో కూరగాయ పంటల సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ వి.మురళీ, మేడ్చల్ జిల్లా వ్యవసాయ అధికారి కె.చంద్రకళ, మేడ్చల్ హార్టికల్చర్ ఆఫీసర్ వెంకటరమణ, హార్టికల్చర్ ఆఫీసర్ కీసర స్వప్నిక, ఉద్యానవన విస్తీర్ణ అధికారి మేడ్చల్ సాగరిక, హెచ్ఇఓ సంధ్య, శామీర్‌పేట మండల ఎఒ సిహెచ్ రమేశ్, ఎఇఓలు రవి, సుధీర్, కౌన్సిలర్లు రైతులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు బహుమతులు ప్రధానం

షాద్‌నగర్, మే 5, ప్రభాతవార్త : ఫరూఖ్ నగర్ మండలం హాజిపల్లి గ్రామంలో ఉపసర్పంచ్ ఇస్నాతి గంగాధర్ ఆధ్వర్యంలో హాజిపల్లి ప్రీమియం లీగ్ 2 క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది.ఈ క్రికెట్ పోటీలు ముగింపు సందర్భంగా క్రికెట్ విజేతలకు బహుమతులు ప్రధానోత్సవానికి బిజెపి సీనియర్ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి ఇస్నాతి శ్రీనివాస్ హాజరై బహుమతులు మరియు క్యాష్ ప్రైజ్ ప్రధానం చేయడం జరిగింది.విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూయువతకు చదువుతోపాటు క్రీడలు కూడ ఎంతో అవసరం అని అన్నారు .క్రీడలు ఆనందం, ఆరోగ్యంతో పాటు శారీరక దృఢత్వం, మానసికబలాన్ని చేకూరుస్తాయని అన్నారు. క్రీడలను ప్రోత్సహిస్తున్న ఉపసర్పంచ్ గంగాధర్‌ను విష్ణువర్ధన్ రెడ్డి అభినందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చించోటి కుమార్, శశిధర్, నవీన్, రాజు, హరినాథ్, విష్ణు, నరేందర్, రాఘవేందర్, అంజి, మహేందర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

స్టాల్స్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

మల్కాజ్‌గిరి జోనల్ మున్సిపల్ కమిషనర్ సుడిగాలి పర్యటన

శామీర్‌పేట, మే 5, ప్రభాతవార్త : శామీర్‌పేట డివిజన్ పరిధిలోని వివిధ గ్రామాల్లో మల్కాజ్‌గిరి జోనల్ మున్సిపల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్ (ఐఏఎస్) పర్యటించి రోడ్లు, డ్రైనేజీ సమస్యలను పరిశీలించారు. మంగళవారం శామీర్‌పేట డివిజన్-300 పరిధిలోని సింగాయిపల్లి, హకీంపేట్, పోతాయిపల్లి, శామీర్‌పేట గ్రామాల్లో ఆయన పర్యటించి బస్తీల్లో ఉన్న సమస్యలను స్థానిక ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అయితే గత నెల 17న మహిళా శక్తి మైవాయిస్ సంఘం ఆధ్వర్యంలో మీ సమస్యా-మా పరిష్కారం కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన సమస్యలను గుర్తించి వాటిని మల్కాజ్‌గిరి జోనల్ మున్సిపల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్ దృష్టికి ఆ సంఘం అధ్యక్షురాలు ఎన్.హైమారెడ్డి తీసుకువెళ్లటంతో ఆయన స్పందించి సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకోవటానికి ఆయా గ్రామాలను పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయా గ్రామాల్లో ఉన్న రోడ్ల, మురికినీటికాలువల సమస్యలను ఆయన పరిశీలించారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం పరిష్కరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు ఆ సంఘం అధ్యక్షురాలు ఎన్.హైమారెడ్డి, ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పోతాయిపల్లిలో రోడ్లడ్రైనేజీ పరిస్థితిని అడిగి తెలుసుకుంటున్న మల్కాజ్‌గిరి జోనల్ మున్సిపల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్.పాల్గొన్న మహిళా శక్తి వాయిస్ సంఘం అధ్యక్షురాలు హైమారెడ్డి, సంబంధిత అధికారులు,స్థానిక ప్రజల దృశ్యం

మొయినాబాద్ మండలానికి చిగురిస్తున్న కొత్త ఆశలు

వ్యవసాయ మార్కెట్ రాకతో ప్రజల్లో హర్షది రేఖలు
ఎమ్మెల్యే కృషితోనే వ్యవసాయ మార్కెట్
మార్కెట్ రాకతో ఉపాధి అవకాశాలు...
మున్సిపల్ చైర్పర్సన్ షాబాద్ సోనియా దర్శన్

మొయినాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సోనియా దర్శన్

మొయినాబాద్, మే 5, ప్రభాతవార్త : హైదరాబాద్ మహానగరానికి అతిసమీపంలో ఉన్నప్పటికీ, ఎన్నో సంవత్సరాలుగా అభివృద్ధి వెలుగు చూడని మొయినాబాద్ మండలానికి ఇప్పుడు కొత్త ఆశలు మొదలయ్యాయి. ముఖ్యంగా 111 జీవో పరిధిలో ఉండటం వల్ల అభివృద్ధి కార్యక్రమాలు మందగించాయని స్థానికులు చెబుతున్నారు. అయితే ప్రస్తుతం వ్యవసాయ మార్కెట్ ఏర్పాటుతో ఆర్థికాభివృద్ధి, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఆశలు వ్యక్తమవుతున్నాయి .మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని అజీజ్ నగర్ రెవెన్యూ ప్రాంతంలో కూరగాయలు, పండ్లు, పూల మార్కెట్ ఏర్పాటు చేయాలని మున్సిపల్ పాలకవర్గం తీర్మానం చేసింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ సోనియా దర్శన్ మాట్లాడుతూ, ఈ మార్కెట్ ఏర్పాటుతో రైతులకు, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు విస్తృతంగా లభిస్తాయని తెలిపారు.మొయినాబాద్ మండలం అభివృద్ధికి అన్ని అవకాశాలు ఉన్నప్పటికీ, జంట జలాశయాల పరిధిలో ఉండటం వల్ల అభివృద్ధి ఆలస్యమైందన్నారు. ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని చెప్పారు. ఆ క్రమంలో మొయినాబాద్ పరిధిలోని 10 గ్రామా లు మున్సిపాలిటీగా మారడంతో ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని వివరించారు.ఈ ప్రాంత ప్రజలు ఉపాధి కోసం హైదరాబాద్‌కు వెళ్లాల్సిన పరిస్థితి ఉందని, అజీజ్ నగర్‌లో వ్యవసాయ మార్కెట్ ఏర్పాటు చేస్తే స్థానికంగానే ఉపాధి అవ కాశాలు పెరుగుతాయని చెప్పారు. మార్కెట్ ద్వారా ట్రాన్స్‌పోర్ట్ రంగం కూడా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. మొయినాబాద్ మండలంలోనే వ్యవసాయ మార్కెట్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కాలే యాదయ్య కృషితో ఈ నిర్ణయం తీసుకున్నామని, దానికి అనుగుణంగా మున్సిపల్ పాలకవర్గం తీర్మానం చేసినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలందరూ స్వాగతించాలని ఆమె కోరారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందాలి

ఎంపిడిఒ వెంకయ్యగౌడ్

శంకర్‌పల్లి, మే 5, ప్రభాతవార్త : అధికారులు సమన్వయంతో పని చేసి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన వారందరికీ అందేలా చూడాలని శంకర్ పల్లి ఎంపిడిఒ వెంకయ్య గౌడ్, పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. శంకర్‌పల్లి మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం సమీక్షసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ వెంకయ్య గౌడ్ మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లు సమన్వయంతో పనిచేసి మండలంలోని అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని మరింత పెంచేందుకు కృషి చేయాలని ఆదేశించారు. ప్రతి గ్రామంలో 99రోజుల ప్రోగ్రాం అమలు చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. డిమాండ్ రిజిస్టర్ న్యూ అసెస్మెంట్ మరియు అసెస్మెంట్ ఎక్స్ టెన్షన్ రిజిస్టర్ లను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు.

విద్యార్థులు తల్లిదండ్రులకు సన్మానం

షాబాద్, మే 5, ప్రభాతవార్త: పదవ తరగతిలో ఉత్తంప్రదాయం కనబరిచిన విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులను సర్దార్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదువుతూ 500 పైగా మార్కులు సాధించిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. లక్ష్మ ణ్ మరియు ఉపాధ్యాయులు, గ్రామ సర్పంచ్ శ్రీమతి కీర్తి హరీష్, ఉప సర్పంచ్ తదితరులు సన్మానించారు భవిష్యత్తులో మరింత ఉత్తమ స్థాయికి ఎదిగి పాఠశాల తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షి ంచారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

మోమిన్‌పేట్. మే 5, ఏప్రిల్, ప్రభాతవార్త: మోమిన్‌పేట్ మండల పరిధిలోని సయ్యదలీపూర్ గ్రామానికి చెందిన ఉద్దాల నాగయ్య గత కొంత కాలంగా అనారోగ్యంతో భాదపడుతూ సోమవారం రాత్రి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న స్థానిక సర్పంచ్ ఉద్దాల జైపాల్ మృతుని కుటుంబానికి 5000, ఐదు వేల రూపాయల నగదును అంత్యక్రియల నిమిత్తం గ్రామస్తులతో కలిసి అందజేసి కుటింబీకులను పరామ ర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ నన్ను నమ్ముకుని ఓట్లు వేసి సర్పం చిగా గెలిపించినందుకు మండల ఫరిధిలోని మారుమూల గ్రామమైన సయ్యదలీపూర్ గ్రామంలో ఎవరికీ ఎలాంటి పరిస్థితిలోనైనా ఆపదలు వచ్చిన, వారిని ఆదుకోవడం జరుగుతుందని తెలిపారు. వివాహది శుభకార్యాలకు కూడా తనవంతు సహాయం చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోహన్, అడివయ్య, ఆనందం, కుమార్, పురుశోత్తం, గ్రామస్తులు, కుటింబీకులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేస్తున్న సర్పంచ్.

రైతు ప్రభుత్వం మనది..

షాద్‌నగర్, మే 5, ప్రభాతవార్త : ప్రజా పాలనా,ప్రగతి ప్రణాళికరైతు వారోత్సవం లో భాగంగా నేడు లింగారెడ్డిగూడ పట్టు పరిశ్రమ శాఖ కార్యాలయం నందు ఉద్యాన శాఖ ఆధ్వర్యం లొ డివిజన్ స్థాయిలో ఉద్యాన పంటల సాగు మరియు ఆయిల్ ఫామ్ సాగు విస్తీర్ణం గురించి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా షాద్నగర్ శాసనసభ్యులు శ్రీ వీర్లపల్లి శంకర్ గారు , మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గారు, డైరెక్టర్లు, వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు ..ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ రైతులు ఆయిల్ ఫామ్ పంటను సాగు చేయడం వలన అధిక లాభాలు పొందవచ్చునని తెలిపారు. ఉద్యాన పంటలకి ఎక్కువగా ప్రాముఖ్యత ఇవ్వాలని ,సేంద్రీయ పద్ధతుల్లో రైతులు పంటలను పండించాలని సూచించారు రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున్న వివిధ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు . డివిజన్ ఉద్యాన అధికారి హిమబిందు గారు మాట్లాడుతూ గత సంవత్సరం అమలు చేసిన పథకాలను మరియు లబ్ధిదారుల వివరాలను తెలియజేశారు .అలాగే ఈ సంవత్సరం ఉద్యాన శాఖలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త పథకాలను వివరించారు ఆయిల్ ఫామ్ సాగు గురించి క్లుప్తంగా రైతులకు వివరించారు .ఈ కార్యక్రమంలో ఉద్యాన పరిశోధనా సంస్థ , ఉద్యాన విశ్వవిద్యాలయం, సెంట్రల్ సిల్క్ బోర్డ్ నుంచి వచ్చిన శాస్త్రవేత్తలు వివిధ పంటల పైన రైతులకు అవగాహన కల్పించారు..వివిధ డ్రిప్ కంపెనీలు, కేతి ఫార్మ్ ,మన గ్రోమోర్ వారు తమ స్టాళ్లను ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ సెరికల్చర్, వివిధ మండలాల ఎంపీడీవోలు, ఏవోలు, ఏఈవోలు , హెచ్ వో లు రాజేష్ మరియు రుక్మిణి పాల్గొనడం జరిగింది.

ఆయిల్ ఫామ్ సాగుతో రైతులకు అధిక లాభాలు

ఆయిల్ ఫామ్ సాగు సమావేశంలో మాట్లాడుతున్న నేతలు

కుల్కచర్ల,మే, 3 ప్రభాతవార్త: ఆయిల్ పామ్ సాగుతో రైతు సంపాదన స్థాయిని పెంచుతుందని నియోజక వర్గ ఉద్యాన శాఖ అధికారి సంతోష్ అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతులకు మార్కెట్ కమిటి ఛైర్మన్ ఆంజనేయులు, మండల వ్యవసాయ అధికారి వీరస్వామి మండల నాయకత్వంలో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. .ఆయిల్ ఫామ్‌సాగులో మెలకువలు పాటించి తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి సాదించి రైతులు మంచి లాభాలు పొందాలన్నారు. పంట సాగులో యాజమాన్య పద్ధతులు, ఎరువుల వినిమోగం గెల కోత సమయంలో జాగ్రతలు పాటించాలన్నారు.ఆయిల్ ఫామ్ సాగుకు ప్రభుత్వం అధికంగా సబ్సిడి అందిస్తుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు

మోమిన్‌పేట్, ఏప్రిల్ 5. ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి వర్యులు, మహేశ్వరం ఎమ్మెల్లే పట్లోళ్ల సభితా ఇంద్రారెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని మోమిన్‌పేట్ మండలం వెల్చాల్, దుర్గంచెర్వు గ్రామాల మాజీ ఎంపిటీసీ సభ్యులు కుశల్ కుమార్ మంగళవారం మాజీ మంత్రి నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంధర్భంగా మాజీ ఎంపిటీసీ కుశల్ కుమార్ మాట్లాడుతు రాష్రంలో ఎక్కడ వెళ్లి చూసినా కారు, సర్కారు, కేసీ ఆరు అంటే ఇప్పుడు అర్థమౌతుందని ఆవేదనతో వారి భాధలు చెప్పుకుంటూ కన్నీరుమున్నీరౌతున్నారని కుశల్ అన్నారు. ఈ సంధ్భంగా మాజీ మంత్రి సభితారెడ్డి మాటట్లాడుతు ఎవరు ఏమనుకున్నా వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో ఖచ్చాతంగా కేసీఆర్ నాయకత్వంలోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. కనుకా ఇప్పటి నుండే బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి, దృడనిక్షయంతో పని చేయాలని ఆమె సూచించారు.